SIMULTANEOUSLY PUBLISHED FR VIJAYAWADA & MADRAS

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుతున్నది
ప్రతివారం తప్పక చదువుచున్నారా?

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ శుక్రవారం 22-1-1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటం 5 సంచిక 188 8 పుటలు 12 పైసలు



ఒరిస్సా అసెంబ్లీ రద్దు: రాష్ట్రపతికి కేంద్ర మంత్రివర్గం సిఫార్సు

లోక్‌సభతో పాటు ఎన్నికలు నిర్వహణ

న్యూఢిల్లీ, జనవరి 21

ఒరిస్సా శాసనసభను రద్దుచేయాలని, లోక్‌సభతోపాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా నిర్వహించాలని కేంద్రమంత్రి వర్గం నేడు రాష్ట్రపతికి సిఫార్సు చేసింది.

ఎన్నికల ప్రచార పర్యటనలో వున్నప్రధాని సూచనపై, కేంద్ర మంత్రివర్గం నేటి సాయంకాలం, ఒరిస్సా గవర్నరు డాక్టరు అన్సారీ రాష్ట్ర శాసన సభను రద్దుచేయాలని సూచిస్తూ పంపిన నివేదిక పరిశీలనకు అత్యవసరంగా సమావేశమైంది.

రాజధానిలో వున్న నలుగురు, కేంద్ర మంత్రులు,(మంత్రివర్గ సమావేశం జరవడానికి అవసరమైన "కోరం"కు సరిపోయినారు), ఈ సమావేశానికి హాజరైనారు. వారి పేర్లు ఫఖ్రుద్దీన్ అలీ అహ్మద్, శ్రీయుతులు జగ్‌జీవన్ రామ్, బి. నవీన్, కె. కె. షా, జి. విశ్వనాథన్, డి. సంజీవయ్య.

శ్రీ నవీన్ అధ్యక్షతవహించిన ఈ మంత్రి వర్గ సమావేశం అరగంటలోపునే ముగిసింది. ఒరిస్సాలో, ప్రస్తుత పరిస్థితులలో సింగ్‌దేవ్ మంత్రివర్గంస్థానే సుస్థిరమైన ప్రత్యామ్నాయ మంత్రివర్గం ఏర్పాటుకు తగిన అవకాశాలులేవని గవర్నరు వ్యక్తంచేసిన అభిప్రాయంతో మంత్రివర్గం ఏకీభవించింది.

ఒరిస్సా అసెంబ్లీ రద్దుకు, లోక్‌సభతో పాటు ఆ రాష్ట్ర శాసన సభకు ఎన్నికలు జరిపించడానికి సంబంధించిన ఉత్తర్వులనురాష్ట్రపతి త్వరలో జారీ చేయనున్నారు.

ఎన్నికల ప్రధానాధికారి ఒకటి రెండు రోజులలో పోలింగ్ తేదీలను కూడా ప్రకటిస్తారు.

విశాఖలో తెన్నేటికి మద్దతు

తిరుగులేదని ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 21: విశాఖపట్టణం లోక్‌సభ నియోజకవర్గ ప్రజాపార్టీ పక్షాన పోటీచేస్తున్న శ్రీ తెన్నేటి విశ్వనాథంను కొత్త కాంగ్రెస్ పార్టీ బలపరచాలనే నిర్ణయంలో తిరుగులేదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చెప్పారు.

ముఖ్యమంత్రి విశాఖ పట్టణంనుంచి నేటి సాయంత్రం ఇక్కడికి తిరిగి వచ్చిన తర్వాత ఆనందనిలయంలో పత్రికా వారితో మాట్లాడుతూ, విశాఖ సీటు పోటీ గురించి పత్రికలలో చదివిన వార్త తమకు చాలా ఆశ్చర్యం కలిగించిందని అన్నారు.

శ్రీ పి. వి. జి. రాజును ఒక సభలో వేదికపైకి తామే మర్యాదకోసం పిలిపించామని, ప్రధాన మంత్రి కారని ఆయన అన్నారు. దాదాపు అతిగా ప్రాధాన్యతను ఇస్తున్నారు.

రాష్ట్రంలో ప్రధాని పర్యటన

ఫిబ్రవరిలో రెండు రోజులు

హైదరాబాద్, జనవరి 21— ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఫిబ్రవరి నెలలో రాయలసీమ, తెలంగాణాలలో ఎన్నికల ప్రచార పర్యటనకు రాగలరని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు పత్రికలవారికి చెప్పారు. అప్పుడు ప్రధాని రాష్ట్రంలో రెండురోజులు పర్యటిస్తారని. తేదీలు త్వరలో నిర్ణయిస్తారని కూడా అన్నారు.

ఒరిస్సా జన కాంగ్రెస్ చీలిక

మెహతాబ్ వర్గం కొత్తకాంగ్రెస్‌లో చేరిక

భువనేశ్వర్, జనవరి 21: ఒరిస్సా జనకాంగ్రెస్ నాయకత్వంలోని ఒక వర్గం వారు కొందరు శాసనసభ్యులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొని, అనేక ఇక్కట్లు నంచి దీపావళిలో ఎన్నికల ప్రచారానికి గురాంచికి వెళ్లేలోగానే తాము కొత్త కాంగ్రెసులో చేరి పోగలమని చెప్పడంలో, జనకాంగ్రెస్ పరిస్థితి పూర్తిగా పేడు పుష్పమై పోయింది.

జనకాంగ్రెస్ నాయకులు, శాసన సభ్యులలో ఎంతమంది కొత్త కాంగ్రెస్‌లో చేరిపోగలరనేది నేటికీ తెలియడం లేదు.

జనకాంగ్రెస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్, శ్రీ నవకృష్ణ చౌధరి, శ్రీ కాంతనుకుమార్ జెనా (జనకాంగ్రెస్ మాజీ మంత్రులు) గత రాత్రి రాజభవన్‌లో ప్రధానమంత్రితో సమావేశాలు జరిపారు.

అంధ్ర బ్యాంకులో చోరీయత్నం

హైద్రాబాద్‌లో ఉదోగులచే దుండగుల పట్టివేత

హైదరాబాద్, జనవరి 21: రాజధాని లోని కోటిలోగల ఆంధ్ర బ్యాంకు నుండి లక్ష రూపాయలను చోరీ చేయ బోయి జరిగిన ప్రయత్నాన్ని అప్రమత్తులై ఉన్న బ్యాంకు ఉద్యోగులు విఫలం చేశారు.

దుండగులలో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. మిగిలినవారు పారిపోయ్యారు.

ఈ సంఘటనపై సుల్తాన్‌బజార్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ శ్రీ నారాయణ మూర్తి తెలుపుతూ నేటి ఉదయం 11.30 గంటల ప్రాంతంలో దుండగులు బ్యాంకుకు వచ్చారని తెలిపారు. వీరిలో ఇద్దరు బ్యాంకు బయట నిలబడగా ఇద్దరు లోపలికి వచ్చారు. ఆ సమయంలో బ్యాంకు కాషియర్ రూపాయల నోట్లు కట్టలను లెక్కపెట్టుకుంటున్నాడు. ఈ నోట్ల కట్టలు ఒక్కొక్క దానిలో 10 వేల రూపాయాలు ఉన్నాయి. వీటిని పెట్టెలో పెట్టటానికై ఆయన ఒక వ్యూను సహాయంతో లెక్కపెడుతున్నాడు.

దుండగులలో ఒకడు ఆ దగ్గరలో గల కుర్చీలో కూర్చుని తాను బ్యాంకు గుమాస్తాలలో ఒకరిని కలుసుకొనవచ్చినట్లు వచ్చానని ఆ గుమాస్తా గురించి అడగడం మొదలు పెట్టాడు. అంతలో రెండవ దుండగుడు కాషియర్‌ను ఎవరో బయటినుంచి పిలుస్తున్నట్లు చెప్పాడు. కాషియర్ బయటకు వెళ్లడంతోనే అక్కడ కూర్చున్న దుండగీడు నోట్ల కట్టలను తీసుకొనబోయాడు.

అప్రమత్తతతో ఉన్న బ్యాంకు ఉద్యోగి, మామూలు దుస్తులలో ఉన్న పోలీసు వెంటనే అతడిని పట్టుకొన్నారు. మిగిలిన ముగ్గురు పారిపోవటం మొదలుపెట్టారు అని అసిస్టెంట్ కమిషనర్ చెప్పారు.

బ్యాంకు అధ్యక్షుడు శ్రీ గోపాలరావు ప్రసంగిస్తూ నోట్ల కట్టలను జాగ్రత్తగా బాసల కాష్టపు బంట్రోతు కేకలు వేయటంతో లూటీ చోరీ ప్రయత్నం విఫలం అయిందని ప్రశంసించారు. బంట్రోతు కేకలు విన్న కాషియర్ వెంటనే లోపలికి వచ్చి దొంగను పట్టుకున్నారని ఆయన చెబుతూ పిరికి తగు విధంగా బహుమతి లభిస్తుందని తెలిపారు. దొంగను పత్రికలుచేసి సమాచారం సేకరించి వెంటనే రెండవ దొంగను ఒక హోటలులో అరెస్టు చేయటం జరిగిందని, అసిస్టెంటు పోలీసు కమిషనర్ తెలిపారు.

మైసూరునుండి వచ్చిన వ్యక్తులు బ్యాంకులో చోరీకై వచ్చి సికింద్రాబాద్‌లోని ఒక హోటలులో విడిది చేశారని పోలీసు అధికారి తెలిపారు. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

డాక్టర్ మెహతాబ్

కొత్త కాంగ్రెస్‌లో చేరిక

భువనేశ్వర్, జనవరి 21: డాక్టరు హరే కృష్ణ మెహతాబ్, ఒరిస్సామాజీ ముఖ్యమంత్రి జనకాంగ్రెస్ నాయకుడు, "జన కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ కార్యకర్తల మధ్య సమైక్యం ఏర్పడడానికి అవుతుంది" తాను కొత్త కాంగ్రెస్‌లో చేరినట్టు నేడు ప్రకటించారు.

శ్రీ మెహతాబ్ నేడు విలేకరులతో మాట్లాడుతూ జనకాంగ్రెస్ కార్యకర్తలు, మద్దతుదార్లు వందల కొలదిమంది, తాముకొత్త కాంగ్రెస్‌లో చేరాలని వదే వదే కోరుతున్నారు. అయితే లోక్‌సభకు అభ్యర్థుల ఎన్నిక విషయంలో తమను సంప్రతించాలని కూడావాంచిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని గురించి తాను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో మాట్లాడగా, ఇచ్చికంగా కొత్త కాంగ్రెస్‌లో చేరేవారిని అభ్యర్థుల ఎన్నిక విషయంలో తప్పక సంప్రతించగలమని పోయి ఇచ్చారన్నారు.

లోక్‌సభకు అభ్యర్థుల నిర్ణయానికి సంబంధించిన ఇష్టాగోష్ఠి సమావేశాలు అప్పుడే ప్రారంభమైనవని, ఒకటి రెండు రోజుల్లో ఇది పూర్తి కాగలదని చెప్పారు.

ఒరిస్సా శాసన సభలో అధిక సంఖ్యాకులు లోక్‌సభలోపాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరపాలని కోరుతున్నారని, కాని ఎన్నికల కార్యక్రమాన్ని బట్టి చూస్తే, ఇలా ఒకేరోజు ఎన్నికలు జరవడం అంత సులభంకాదనిపిస్తున్నదని కూడా డాక్టర్ మెహతాబ్ అన్నారు.

—:o:—

న్యూఢిల్లీ, జనవరి 21: ఉత్తర కలకత్తాలో డిప్యూటీ పోలీసు కమిషనర్ ప్రయాణం చేస్తున్న జీపుపై బాంబులు రువ్వటం జరిగింది. పోలీసు అధికారి శ్రీ బిభూతిచక్రవర్తికి గాయాలు తగల లేదు కాని బాంబులు విసిరిన దుండగులలో ఒకనికి తీవ్రంగా గాయాలు తగిలాయి. బాంబు చేతిలో పగిలి ఆ వ్యక్తికి ఒక చెయ్యి పూర్తిగా ఎగిరి పోయింది. 15 మందిని ఎలా సందర్భంగా అరెస్టు చేశారు.

హెచ్. ఎస్. సి. ఫలితాలు: జనవరి 23 న ప్రచురణ

హైదరాబాద్, జనవరి 21: తెలంగాణా ప్రాంతంలో 1970 నవంబర్‌లో జరిగిన హయ్యర్ సెకండరీ మెట్రిక్యులేషన్ స్కూల్ సర్టిఫికెట్ పరీక్ష ఫలితాలు 1971 జనవరి 23న ప్రచురించబడతాయి.

కొత్తకాంగ్రెస్, డి.ఎం.కె చర్చల ప్రతిష్టంభన

సుబ్రహ్మణ్యం ప్రకటన: పరిస్థితిపై నేడే రాష్ట్ర కార్యనిర్వాహక వర్గానికి నివేదన

మద్రాసు, జనవరి 21: తమిళనాడు నుంచి లోక్‌సభకు, రాష్ట్ర శాసనసభకు గల స్థానాల పంపిణీ విషయంలో కొత్త కాంగ్రెసు, ద్రవిడమున్నేట్రకజగం నాయకులు జరిపిన చర్చలు ప్రతిష్టంభనతో ముగిశాయని, కొత్త కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ తెలిపారు.

తమిళనాడు కొత్త కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ స్వామినాథన్ రేపు ఉదయం రాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గానికి ఈ విషయం నివేదించబడుతుంది అని చెప్పారు.

కరుణానిధి ప్రకటన

కొత్త కాంగ్రెసుకు 5 నుంచి 7 లోక్‌సభ స్థానాలు, 10 నుంచి 15 శాసనసభా స్థానాలు ఇవ్వడానికి డి. ఎం. కె. సిద్ధపడిందని, డి. ఎం. కె. అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఫ్రంట్‌లోని ఇతర పార్టీలకు కేటాయించబడిన వాటికన్నా ఇవి ఎక్కువని, ఆయన అన్నారు. అని కొత్త కాంగ్రెసు నాయకులు వాటికి సంతృప్తి చెందలేదని, ఫలితంగా చర్చలు ప్రతిష్టంభనతో అంతమైనవి యని ఆయన తెలిపారు.

లోక్‌సభ స్థానాలను గురించి ఇదివరలో జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో కొత్త కాంగ్రెసుకు 12 లోక్‌సభ స్థానాలు కేటాయిం

(మిగతా 8 వ కాలంలో

కృష్ణమీనన్‌కు తెలిచేరి స్థానం

కేరళ ముఖ్యమంత్రి ప్రకటన

త్రివేంద్రం, జనవరి 21: తెల్లిచ్చేరి పార్లమెంటరి స్థానాన్ని శ్రీ కృష్ణమీనన్‌కు కేటాయించడానికి ఐక్యసంఘటన—కొత్త కాంగ్రెసుల కూటమి సంసిద్ధతను శ్రీ కృష్ణమీనన్ తెలియజేయడం జరిగిందని, కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. ఈ ప్రతిపాదనను పరిశీలిస్తామని ఆయన హామీ యిచ్చారని శ్రీ అచ్యుతమీనన్ తెలిపారు.

శ్రీ మీనన్ జవాబు కోసం ఎదురు చూస్తున్నామని ఆయన అన్నారు.

తాము త్రివేంద్రంనుంచి పోటీ చేస్తానని శ్రీ కృష్ణమీనన్ గత వారములో ప్రకటించి ఉన్నారు.

తెల్లిచెరిమంచి పోటీ చేయవలసినదిగా శ్రీ కృష్ణమీనన్‌కు పాలక ఐక్యసంఘటన, కొత్తకాంగ్రెసు ఏకగ్రీవంగా చేసిన ప్రతిపాదనను ఆయన ఆమోదించినట్లయితే, మార్క్సిస్టుపార్టీ ఆయనపై పోటీ పెట్టకూడదనిపిస్తే కాగలదని, కేరళ మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ నంబూద్రిపాడ్ నేడు కొచ్చిన్‌లో పత్రికావిలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

మహారాష్ట్రలో ప్రజాస్వామిక పక్షాల ఎన్నికల సర్దుబాట్లు

34 స్థానాలకు ఏకగ్రీవంగా నిర్ణయం

బొంబాయి, జనవరి 21: పశ్చిమ మహారాష్ట్ర, మరాఠ్వాడా, విదర్భ, ప్రాంతాలలో స్థానాల సర్దుబాట్లకు సంబంధించి మహాత్తర కూటమి పార్టీలు నేడొక పరిష్కారాన్ని సాధించాయి.

పశ్చిమ మహారాష్ట్ర, మరాఠ్వాడాలలో గల 29 స్థానాలలోను 25 స్థానాల విషయం పూర్తి ఏకగ్రీవాభిప్రాయం సాధ్యమైందని సంస్థా కాంగ్రెసు ప్రతినిధి ఒకరు చెప్పారు.

నేడు జరిగిన సమావేశానికి సంస్థా కాంగ్రెస్, ఎస్. ఎస్. పి., జనసంఘం, స్వతంత్ర, బి. కె. డి. పక్షాల ప్రతినిధులు హాజరైనారు.

ఏకగ్రీవాభిప్రాయం సాధ్యం కాక పోయినవి మిగతా స్థానాల విషయాన్ని కేంద్ర సమన్వయ సంఘానికి నివేదించాలని నిర్ణయించడం జరిగిందని, సంస్థా కాంగ్రెసు ప్రతినిధి తెలిపారు.

విదర్భ ప్రాంతంలో గల 11 స్థానాలలో 9 స్థానాల విషయమై ఏకగ్రీవంగా నిర్ణయం జరిగింది. మిగతా వాటి విషయం కేంద్ర సమన్వయ సంఘానికి నివేదించ బడుతుంది. అయితే జనవరి 23 న ఇయోట్‌మాల్‌లో రిపబ్లికన్ పార్టీ (ఖోబ్రగడే వర్గం)తో సమావేశం అనంతరం తుది నిర్ణయం జరుగుతుంది.

నేటి సమావేశానికి శ్రీయుతులు కమలనయన బజాజ్, జైసింగ్ సహాయ్, బి. జె. రాంహాస్, డి. కె. కుంటే, మొదలైన వారు హాజరైనారు.

2 న తేదీన విశాఖపట్నం రాలవెళ్లు ప్రతిపత్తిలో ఉక్కు ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసిన అనంతరం బహిరంగసభలో ప్రధాని శ్రీమతి గాంధి ప్రసంగించినప్పటి దృశ్యం.



"మమ్మల్ని గెలిపించండి సార్! ధరలు యిలా యిలా దింపేస్తాం..."

రాష్ట్రంలో 39 సీట్లకు ప్రజాస్వామ్యపక్షాల కూటమి పోటీ

కేరళలో మహత్తర కూటమి: కొత్తకాంగ్రెస్ ఫ్రంట్‌పై సంబూ దిపాద్ వ్యాఖ్య

కొచ్చిన్, జనవరి 21: లోకసభకు జరగనున్న ఎన్నికలలో పోటీ చేయనున్న పాలక ఐక్య సంఘటన కొత్త కాంగ్రెస్, కేరళ కాంగ్రెస్‌ల కూటమి నిజానికి మార్క్సిస్టు పార్టీ వ్యతిరేక మహత్తర కూటమి అని కేరళ మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పారు.

హైదరాబాద్, జనవరి 21: ప్రధానితో మూడు రోజులు కొస్తా ప్రాంతంలో పర్యటన అనంతరం విశాఖపట్టణంనుంచి నేటి సాయంత్రం విమానంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇక్కడికి తిరిగి వచ్చారు.

పట్టణ ఆస్తులపై పరిమితి సమస్య పరిశీలనకు సంఘం

రాష్ట్రప్రభుత్వంచే నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 21: పట్టణాలలోని ఆస్తులపై గరిష్ట పరిమితిని విధించే సమస్యను పరిశీలించడానికి, దానిపై ప్రభుత్వానికి ఆరు మాసాలలోగా ఒక నివేదికను సమర్పించడానికి శాసనసభ మాజీ కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి అధ్యక్షతన రాష్ట్ర సభ్యులు ఒక సంఘాన్ని నియమించింది.

వరంగల్ నియోజక వర్గ శాసన సభ్యుడు డాక్టర్ టి.ఎస్.మూర్తి, భట్టం శ్రీరామమూర్తి అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ ఎం. ఎం. హాషిమ్, తిరువతిపురపాలకసంఘాధ్యక్షుడు శ్రీగురువారెడ్డి ఈసంఘంలో సభ్యులుగా నియమింపబడ్డారు. ప్రభుత్వ న్యాయ డైరెక్టర్ శ్రీ పి. సీతారామ ఈ సంఘానికి సభ్యుడుగాను కార్యదర్శిగాను ఉంటారు.

ఈ సంఘం ఈ క్రింది విషయాలు పరిశీలించి నివేదికను సమర్పించవలసి వుంటుంది:

(1) పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి విధించవలసిన అవసరం, దాని సాధ్యాసాధ్యాలు

(2) పట్టణ ఆస్తుల నిర్వచనం.

(3) పరిమితి ఏ స్థాయిలో ఉండాలి, వ్యక్తుల మిషిష్ట కుటుంబాలు, సహకార సంఘాలు, కంపెనీలు మొదలగువాటిని గూర్చి సవివరమైన పరిమితుల నిర్ణయం.

(4) గరిష్ఠ పరిమితికి మించి ఉన్న ఆస్తిని వినియోగించుకునే చర్యల వివరాలు, అవి ఏ విధంగా తీసుకోవలసింది నిర్ణయం.

(5) లాభం పొందిన వారినుంచి మూల్యం తీసుకొను వివరం.

(6) మినహాయింపులు.

(7) పరిమితిని నిర్ణయించే విధానం

(8) మిగతా వివరాలు.

ఈ సంఘపు ప్రధాన కార్యస్థానం హైదరాబాద్‌లో ఉంటుంది. ఈ సంఘం ఆంధ్రప్రదేశ్ అంతటా పర్యటిస్తుంది. రెవెన్యూ బోర్డు, కలెక్టరు ఈ సంఘానికి అవసరమైన సమాచారం అంతా యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

మాజీ న్యాయమంత్రి మిత్తల్ వయస్సుపై రాష్ట్రపతి ఉత్తర్వు

చెల్లుతుందని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, జనవరి 21: కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ జి. సి. మిత్తల్ వయస్సును—రిటైరయేటంటి నిమిత్తం—నిర్ణయిస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వు చెల్లుతుందని సుప్రీం కోర్టు నేడు తీర్పు ఇచ్చింది.

రాష్ట్రపతి ఉత్తర్వును కొట్టి వేస్తూ కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసుకున్న అప్పీలు దరఖాస్తును సుప్రీం కోర్టు ఆమోదించింది.

రాష్ట్రపతి ఒక నిర్ణయానికి రావడంలో నివారణకు సంబంధించి రాజ్యాంగంలో గల నిబంధనలను అనుసరించలేదని హైకోర్టు అభిప్రాయపడింది.

శ్రీ రాజ్ బహదూర్: లోక్‌సభకు పోటీ

జయపూర్, జనవరి 21: నేపాల్‌లో భారత రాయబారి శ్రీ రాజబహదూర్ కొత్త కాంగ్రెస్ అభ్యర్థిగా భరత్‌పూర్ నియోజక వర్గంనుంచి పోటీ చేయగలరని రాజస్థాన్ ప్రదేశ్ కొత్త కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పూల్‌చంద్ జైన్ నేడు ప్రకటించారు.

బి.కె.డి. అభ్యర్థి అయిన భరత్‌పూర్ మహారాజా బ్రిజేంద్రసింగ్‌తో శ్రీ రాజబహదూర్ పోటీ చేస్తారు. గత ఎన్నికలలో కూడా వీరి మధ్య పోటీ జరిగింది.

త్వరలో నాణెములు

కొరత నివారణ

రిజర్వు బ్యాంకు హామీ

బొంబాయి, జనవరి 21: రానున్న కొన్ని వారాలలో నాణాల ఉత్పత్తి బాగా మెరుగు అవుతుందని, బొంబాయి పంటి కొన్ని ప్రాంతాలలో ప్రస్తుతం ఎదుర్కొనవలసి వస్తున్న నాణాల కొరత త్వరలోనే అంతం కాగలదని రిజర్వు బ్యాంకు ఆశిస్తున్నది.

సంస్థా కాంగ్రెస్ 14, స్వతంత్ర పార్టీ 8, జనసంఘ్: 5, ఎస్. ఎస్. పి. 3

విజయవాడ, జనవరి 21: ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభకు గల 41 సీట్లలోను 39 సీట్లకు ప్రజాస్వామ్య పక్షాల కూటమి అభ్యర్థులు పోటీ చేయనున్నారు.

ఇందులో తెలంగాణాలో 7 సీట్లకుమాత్రం కేటాయింపులు జరిగాయి. మిగిలిన 7 సీట్లకు ఈనెల 23 న హైదరాబాద్‌లో నిర్ణయాలు చేస్తారు.

ఆంధ్రప్రాంతంలో 6 సీట్లు ఇంకా కేటాయింపబడవలసి వుంది.

ఇంతవరకు కేటాయింపు జరిగిన 26 సీట్లలో సంస్థా కాంగ్రెస్ 14 (అందులో తెలంగాణా 1) స్వతంత్ర పార్టీ 8 (అందులో తెలంగాణా 1) జనసంఘ 5 (తెలంగాణాలో 2) ఎస్. ఎస్. పి. 3 (అన్నీ తెలంగాణాలోనే) పోటీ చేస్తాయి.

విశాఖ, బొబ్బిలి సీట్లలో ఇండిపెండెంటు అభ్యర్థులను బలపరుస్తారు.

సంస్థా కాంగ్రెస్ పోటీచేసే 14 సీట్ల లోను 8 సీట్లకు పేర్లు ప్రకటించారు.

అవి ఇవి:

(1) రాజమండ్రి—డాక్టర్ డి. ఎస్. రాజు (2) కాకినాడ—శ్రీ ఆర్. దశరథరావు రెడ్డి (3) తిరుపతి—శ్రీ సి. దాస్ (4) చిత్తూరు—శ్రీ ఎస్. సి. వి. నాయుడు (5) రాజంపేట—శ్రీమతి యశోదారెడ్డి (6) కడప—శ్రీ వి. రామిరెడ్డి (7) నంద్యాల—శ్రీ సెందేకంటి వెంకట సుబ్బయ్య (8) విజయవాడ—శ్రీ నన్దెళ్ల భాస్కరరావు.

హిందూపురం, అనంతపురం సీట్లు శ్రీ సీతం సంజీవరెడ్డి నిర్ణయానికి వదిలివేశారు.

వీరు ఇంకా పేర్లు ప్రకటించవలసిన సీట్లు ఇవి:

(1) అమలాపురం (2) నర్సాపురం (3) ఖమ్మం.

నరసరావుపేటలో సంస్థా కాంగ్రెస్ అభ్యర్థి పోటీ చేయాలని నిర్ణయం జరిగింది.

స్వతంత్ర పార్టీ పోటీచేసే 8 సీట్లలో 7 సీట్లకు పేర్లు ప్రకటించారు. అవి ఇవి:

(1) శ్రీకాకుళం—శ్రీ ఎన్.జి. రంగా (2) పార్వతీపురం—శ్రీవి. నరసింహాదొర (3) అనకాపల్లి—శ్రీ వి. వి. రమణ (4) గుడివాడ—శ్రీ శ్రీ హెచ్. ఆర్. శాయోజీరావు (5) బందరు—శ్రీ మండలి వెంకటస్వామి (6) ఒంగోలు—శ్రీమతి భారతీదేవిరంగా (7) కర్నూలు—శ్రీ గాదె లింగన్నగౌడ. పోతే నల్గొండసీటుకు వీరి అభ్యర్థి పేరు ప్రకటించవలసి వుంది

జనసంఘుకు (1) కాకినాడ (2) వరంగల్లు (3) మెదక్ సీట్లు కేటాయించారు. వీరు పేర్లు ప్రకటించవలసి వుంది

(4) గుంటూరు— శ్రీ జూపూడి-యజ్ఞనారాయణ (5) నెల్లూరు— శ్రీ బండారు లక్ష్మణ్.

సంయుక్త సోషలిస్టు పార్టీకి (1) కరీంనగర్ (2) పేదపల్లి (3) నాగర్ కర్నూలు సీట్లు కేటాయించారు.

ప్రజాస్వామ్య పక్షాల మధ్య ఇంకా కేటాయించడానికి కొత్తకాంగ్రెసు, డి. ఎం. కె. మధ్య ఒప్పందం కుదిరిందని, కొత్త టి. ఎస్. పి. సి. అధ్యక్షుడు శ్రీ ఆర్. వి. స్వామినాథన్ చెప్పిన విషయాన్ని శ్రీ కరుణానిధి ఖండించారు. 10 నుంచి 11 స్థానాలు కావాలని ప్రారంభ చర్చల్లో తాత్కాలికంగా సూచించడం జరిగిందని, ఈ అంకెకు లోబడి తుది పరిష్కారం జరుగవలసి ఉన్నదని, ఆయన అన్నారు.

ఫ్రంట్‌లోని ఇతర పక్షాల విషయంలో సామరస్యపూర్వకమైన పరిష్కారం కుదిరిందని, ఆయన తెలిపారు. ఈ పరిష్కారం ప్రకారం మితవాద కమ్యూనిస్టు పార్టీకి నాలుగు స్థానాలు, ముస్లింలీగ్‌కు ఫార్వర్డ్ బ్లాకుకు చెరొక స్థానం, లభిస్తాయి. తమిళనాడుకు లోకసభలో మొత్తం 39 స్థానాలు ఉన్నాయి.

దొంగిలించబోయిన దొంగహతం

పార్వతీపల్లి గ్రామంలో సంఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 21: ఖమ్మం జిల్లా పార్వతీపల్లి గ్రామంలో జనవరి 19 న తేదీ ఒక కిరాణా దుకాణంలో ఇంటిని లూటీచేసే ముగ్గురు దొంగల్లో ఒకరు ఇంటి యజమాని చేతిలో హతమైన వార్త నేడు తెలియవచ్చింది.

కత్తులు, రివాల్వరు, నాటు బాంబులతో ఆ ముగ్గురు దొంగలు శ్రీ ఎం. సత్యనారాయణ అనే వ్యక్తి ఇంట్లో ప్రవేశించి, ఆయన జేబులోనుంచి 17 రూపాయలు లాక్కున్నారు. ఆ వర్తకుని భార్యను నిద్రనుంచి లేపి, ఆమె వంటిపైనగల 1080 రూపాయల విలువైన ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

దొంగలలోని ఒకవ్యక్తి కత్తితోపాటు ఆ వర్తకుని బెదిరించి, బీరువాను తెరవమని బలవంతం చేయగా ఆయన ధైర్యం తెచ్చుకొని దొంగచేతిలోనుంచి కత్తి లాక్కున్నారు. అప్పుడు జరిగిన పెనుగులాటలో ఆయన దొంగల్లో ఒకరి పొడిచారు. మిగతా యిద్దరు దొంగలు నాటు బాంబులు విసరగా, అంతకుముందు కత్తి లాక్కోబడిన దొంగ, ఇంట్లోని ఇద్దరు వాళ్లకు గాయపడ్డారు. గాయపడిన దొంగను పదిరిపోసి, మిగతా ఇద్దరు దొంగలు లూటీచేసిన సొమ్ముతో పారిపోయారు. గాయపడినదొంగను పోలీసులకు అప్పగించడంకోసం ఆస్పత్రితో స్వస్థతనికి కట్టివేశారు. కాని అతను గాయాలవల్ల మరణించాడు.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

—:o:—

న్యూఢిల్లీ, జనవరి 21: ఫరక్కా బరాజు తూర్పు నదులకు సంబంధించిన ఇతర వ్యవహారాల గురించి మంత్రుల స్థాయిలో చర్చలను రామన్న ఎన్నికల తర్వాత జరపడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు భారతప్రభుత్వం పాకిస్తానుకు సూచించినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

(1వ కాలం తరువాయి)

చడానికి కొత్తకాంగ్రెసు, డి. ఎం. కె. మధ్య ఒప్పందం కుదిరిందని, కొత్త టి. ఎస్. పి. సి. అధ్యక్షుడు శ్రీ ఆర్. వి. స్వామినాథన్ చెప్పిన విషయాన్ని శ్రీ కరుణానిధి ఖండించారు. 10 నుంచి 11 స్థానాలు కావాలని ప్రారంభ చర్చల్లో తాత్కాలికంగా సూచించడం జరిగిందని, ఈ అంకెకు లోబడి తుది పరిష్కారం జరుగవలసి ఉన్నదని, ఆయన అన్నారు.

ఫ్రంట్‌లోని ఇతర పక్షాల విషయంలో సామరస్యపూర్వకమైన పరిష్కారం కుదిరిందని, ఆయన తెలిపారు. ఈ పరిష్కారం ప్రకారం మితవాద కమ్యూనిస్టు పార్టీకి నాలుగు స్థానాలు, ముస్లింలీగ్‌కు ఫార్వర్డ్ బ్లాకుకు చెరొక స్థానం, లభిస్తాయి. తమిళనాడుకు లోకసభలో మొత్తం 39 స్థానాలు ఉన్నాయి.

తమిళనాడు వైద్య విద్యార్థుల రెండవ జాబితా కొట్టివేత

న్యూఢిల్లీ, జనవరి 21: తమిళనాడులోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం ఇచ్చేందుకు గతనవంబరు మాసంలో విస్తృత చేయబడిన 24 మంది అభ్యర్థులతో కూడిన రెండవ జాబితాను సుప్రీం కోర్టు నేడు పూర్తిగా కొట్టివేసింది.

రెండవ సెలెక్షన్ కమిటీచే తిరస్కరించబడిన అభ్యర్థి శ్రీ వి. వీరియ కరుప్పన్ దాఖలు చేసుకున్న రిట్ దరఖాస్తును కోర్టు అనుమతించింది.

లాటరీలు

శ్రీమతి వారు బంపర్ బహుమతి రు. 65,00,000/— గెలవండి. 10 సీరీస్‌లో 10 టిక్కెట్లు రు. 21—25. ఒకటిక్కెట్టు రు.2—30 125 సీర్లతో 500 టిక్కెట్లు మరి ప్రమీలా తమిళనాడు బంపర్‌సిండికేట్ వారా ఒకటికి రు.11—25. ఎం.ఒ. లేక సెర్టిఫైడ్ ఆర్డర్ పంపవలెను. Pramila Agency, 4, Kuppumuthu Mudali St Triplicane, Madras-5.

అమ్మకము

అన్ని తుర్దము చేయుటకు మరియు అన్నిటికు వేలైన అన్ని రకముల 'కాటన్ బ్యాగ్' మేము సప్లయి చేయగలము. వివరములకు వ్రాయండి: ఇంపీరియల్ పేపర్ సైల్ సేల్సు కంపెనీ, 169 బ్రాడ్ వే, మద్రాసు-1. ఫోన్: 20192

ఆంధ్రప్రదేశ్ - అటవీశాఖ
భద్రాచలం, సౌత్ డివిజన్
భద్రాచలం.
వేలం నోటీసు

1971—72 సంవత్సరమునకు కర్ణ కర్ణన్ కూపులు మరియు 1970—71 సంవత్సరమునకు అమ్మగా మిగిలున్న సెలక్షన్ మరియు కాపీస్ వెల్ రిజర్వుకూపులు రి. 5—1—1971 న వేలం చేయబడవలసిన కూపులు ది. 23—1—1971 తేదీన మధ్యాహ్నం గం. 2—00 లకు శ్రీ జిల్లా ఫారెస్టు ఆఫీసు భద్రాచలం సౌత్ డివిజన్ ఆఫీసునందు శ్రీ జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని బహిరంగముగా వేలం చేయబడును. గాన కావలసినవారు వేలం షరతులు వగైరాలకు శ్రీ జిల్లా ఫారెస్టు ఆఫీసరు, భద్రాచలం సౌత్ డివిజన్, భద్రాచలం వర్కింగ్ ప్లాన్ తేక స్వయముగా గాని తెలుసుకొనవచ్చును.

(సం) కే జేమ్సుపాల్,
జిల్లా ఆటవీ శాఖాధికారి,
భద్రాచలం సౌత్ డివిజన్, భద్రాచలం.

వైద్యనిపుణులు రాక

చర్మవ్యాధులు, ఆస్తమా నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు Dr. R. V. రావు గారు, R. M. P. (Ind S.M.P.) కింది కేంద్రములకు వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, సెగడ్డలు, నవాసీరం, ఆస్తమా దగ్గు, తామ్మ కాసం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేవారు వెంటనే మా వైద్యుని ఫలప్రదించి సుందరులు పుచ్చుకొనండి.

కార్యక్రమ వివరములు

తేదీ	నెల	నివాస స్థలం
22	జాడేపల్లిగూడెం — శాంతి నివాస్, [రైల్వే స్టేషన్ ఎదురుగా]	
23	విజయవాడ—సూపర్ కేక్, సామారంగం చౌక్	
24	గుంటూరు — ఉడిపి కృష్ణ భవన్, స్టేషన్‌రోడ్	
25	చీరాల— జీవన్ లాడ్జి	
26	ఒంగోలు— హోటల్ ఆదిలాస్ మెయిన్‌రోడ్.	
27	నెల్లూరు—శ్రీకోమలాడి, జి.జి. వీధి	
28	తిరుపతి హోటల్ తీపూస్, [రైల్వే స్టేషన్ దగ్గర]	

సంప్రదించే వేళలు: ఉ. 8 నుండి సా. 4 వరకు
సంప్రదించునకు ఫీజు యా. 3—00.

Karthikeya Vaidya salai,
PALNI P. O (Tamil Nadu)

ట్రాన్సిలింగ్

కెపిటోలు, ట్రాన్సిస్టర్లు తయారుచేయుట, రిపేరుచేయుటలో పూర్తి శిక్షణ. వివరములకు స్వంతఅడ్రసుతో 20 పైసల వంపవలెను. British Radio Training Institute Recognised by Govt. Eluru road, Vijayawada 2.

నోటీసు

ఇందుమూలమున అందరికి తెలియజేయునదేమనగా కర్నూలుజిల్లా ఆదోని తాలుకా హాళ్వి గ్రామము దిగువన్నగౌడుగారి సిద్ధలింగప్ప కొమారుడు చిన్నబుసన గౌడుగారి మారుతల్లి చెన్నబసమ్మ అదేమములోయున్న ఇళ్ళస్థలము భూములు సర్వేనెంబర్లు 171 విస్తీర్ణము 1054 పైకి 83 సెంట్లు నెం 173 వి 236 పైకి 39 సెం. నెం. 270 వి 643 పైకి 3 ఎ. 22 సెం. నెం 574 వి 555 పైకి 1 ఎ. 85 సెం. నెం 575 వి 525 పైకి 2 ఎ. 54 సెం. నెం 581 వి 2896 పైకి 2 ఎ. 41 సెం. తమ అస్తుపై న ఎవరైనవము నాకు తెలియకుండా లావాదేవీలు చేసిన చెల్లనేరవు.

హాళ్వి 18—1—71 } ఇట్లు (సం) చిన్నబుసనగౌడు.

జైతవరం గ్రామ పంచాయితీ

చోడవరం తాలూకా, విశాఖపట్నం జిల్లా.

టెండరు నోటీసు

జైతవరం గ్రామ పంచాయితీ తాలూకా యీ దిగువ నుదహరించిన పనికి నదరు గ్రామ పంచాయితీ సర్పంచ్ గారిచే తే 29—1—71 సాయంకాలము 4 గంటల వరకు సీలు పెట్టి దర్జు తీసుకొనబడి అదే రోజు సాయంకాలము 5 గంటలకు హాజరు గానున్న టెండరుదారుల సమక్షమున తెరువబడును. గ్రామ పంచాయితీ సర్పంచ్ గారివేత జారీ చేయబడిన టెండరు షరతులకు టెండరుదారు బద్ధుడై ఉండవలెను. ఎస్టిమేటున్నూ, టెండరు షరతులున్నూ, ఆఫీసు పనివేళలు వేళలో చూచుకొనవచ్చును. టెండరుదారు 5 శాతం ధరావత్తు కట్టవలెను.

పనిపేరు:—ఈ గ్రామంలో తాళమ్మ గుడి దగ్గర నుండి జైతవరం బిలిట్టు వరకు బయలువూడి రోడ్డు కనుక్కు నుకు మట్టిరోడ్డు పోయుటకు.

ఎస్టిమేటు నెలువు: రూ. 5000 లు

(సం., కురచా సత్యన్నారాయణ.
సర్పంచ్.
గ్రామ పంచాయితీ, జైతవరం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ,
రామిల్లు డివిజన్, రాజమండ్రి

1. సామిల్లు డివిజనుకలవ వేలంనోటీసు నిబంధనలననుసరించి రాజమండ్రి (రూరలు) భద్రపరిచిన సామిల్లులో యుంచబడిన 1000 మ. ఘ. మారుజాతి పైజులు ఉదయం 10 గంటలకు యీ దిగువ ఉదహరించబడిన తేదీలలో అవసరమైనచో మరుసటి రోజులలో జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్, రాజమండ్రివారిచే గాని వారి యనుమతి పొందిన మరొకరిచేగాని వేలం చేయబడును.

2. వేలంలో పాడదలచినవారు పాటకు పూర్వం రు. 300 ధరావత్తు కట్టవలెను. ఒక లాటుకు హెచ్చు పాటదారు అయినచో మరి యొక లాటు పాడదలచిన లాటుకు రు. 300 —ధరావతు కట్టవలెను. హెచ్చు పాటదారు ఆ వేలంలో పాట ముగింపు అయిన వెంటనే ధరావతుగాక పాట మొత్తంలో 1/10 వ వంతు సొమ్ము చెల్లించవలెను. పాట సొమ్ము ధరావతుకు మించునిచో మిగిలిన సొమ్ము పాట ముగింపు అయిన వెంటనే నానను చేయబడును. మొత్తము పాట సొమ్ముపై సేల్సుటాక్సు వెంటనే కట్టవలెను. ఇతర షరతులకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, రాజమండ్రి, సామిల్లు డివిజన్ తేక రేంజి ఆఫీసరు, ప్రభుత్వ కలప డిపో రాజమండ్రిలోగాని తెలుసుకొనవచ్చును.

గవర్నమెంటు సామిల్లు రాజమండ్రి.
25—1—71.
జిల్లా ఆటవీ శాఖాధికారి,
సామిల్లు డివిజన్, రాజమండ్రి.

కేరళలో కొత్త కాంగ్రెస్‌సర్దుబాట్లు

సి. పి. ఐ. ఫ్రంట్‌తో ఒప్పందం: ఏడు లోక్‌సభ స్థానాలకు పోటీ

తిరువనంతపురం, జనవరి 21 : కేరళలోని 19 లోక్‌సభ సీటులలో 18 స్థానాలకు వచ్చే ఎన్నికలలో పోటీ చేయడానికి సి. పి. ఐ. ఫ్రంట్‌తో ఒప్పందం కుదిరినట్లు కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ఈ ఒప్పందం ప్రకారం మిత్రవర్గ కమ్యూనిస్టు పార్టీ అదూర్, అంబలపూజా, త్రిచూర్ నియోజకవర్గాలలోను, ముస్లిం లీగ్ నుండి మంజేరి, కొజికోడ్‌లలోను, ఆర్. ఎస్. పి. క్విలన్‌లోను పి. ఎస్. పి. తిరువనంతపురంలోను కొత్త కాంగ్రెస్ కాసరగోడ్, బడగరి, పొన్నాని, ముకుందపురం, మువత్తుపూజా, ఎర్నాకులం నిలియాంకల్‌లోను పోటీ చేస్తాయి.

లోక్‌సభకు జరిగే మధ్యంతర ఎన్నికలలో సి. పి. ఐ. ఫ్రంట్, కొత్త కాంగ్రెసు కలసి కేరళ కాంగ్రెసుతో పొత్తు కుదుర్చుకొని పోటీ చేస్తాయి. కేరళ కాంగ్రెసు కోసం మూడు స్థానాలను కేటాయించారు.

కృష్ణమీనన్‌కు తెల్లచ్చేరిసీటు

తెల్లచ్చేరి నియోజకవర్గాన్ని మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు (ఇండిపెండెంట్‌గా పోటీ చేయడానికి) కేటాయించాలని దక్షిణాంధ్రులను, కొత్త కాంగ్రెసులు రెక్కమెండ్ చేశాయి.

పార్టీల్లో సీటుకు దక్కకపోటీ చేయాలో ఇంకా నిర్ణయం కాలేదు.

ఒరిస్సాలో 2వ ఉక్కు ఫ్యాక్టరీ

తగు సమయంలో పరిశీలన: ప్రధాని హామీ

భువనేశ్వర్, జనవరి 21 : ఒరిస్సాలో రెండవ ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పవలసిందిగా కోరినప్పుడు సరికిలిస్తానని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న రాత్రి ప్రజలకు హామీ యిచ్చారు.

ఈక్కడి పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, ఆటి ఈ కోరిక కోసం జరిగినాటికి, దక్షిణాదిన కొత్త ఉక్కు కర్మాగారాలను గురించి ప్రభుత్వం నిర్ణయం చేసేసి ఉన్నదని ఆమె అన్నారు.

ఒరిస్సాలో రూర్కెలాలో ప్రస్తుతం గల ఉక్కు ఫ్యాక్టరీ అంత పూర్తి శక్తితో పనిచేయడం లేదని, ఆమె చెప్పారు. ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి పెరుగుదల ప్రారంభిస్తుందని, త్వరలో అది పూర్తి శక్తికి చేరుకోగలదని అశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

రెండవ ఉక్కు ఫ్యాక్టరీ కావాలని ఒరిస్సా కోరినప్పటికి, లోక్‌సభలో స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రంగా ప్రభుత్వ రంగంలో ఇతోధికంగా ఉక్కు మిల్లుల స్థాపనను వ్యతిరేకించారని శ్రీమతి గాంధి అన్నారు.

రాష్ట్రంలో అధికారంలోకివచ్చాక స్వతంత్ర పార్టీ తన అభిప్రాయాన్ని మార్చుకున్నదని, ప్రభుత్వరంగంలో నూరిన్ని భారీ పరిశ్రమలు కావాలని అది కోరుతున్నదని ఆమె వ్యాఖ్యానించారు.

ఉక్కు ఫ్యాక్టరీ వల్ల లభించే ఉద్యోగాలు సమంతా ఉంటాయని ప్రజల్లో చిన్నతరహా పరిశ్రమలు, గ్రామీణ పరిశ్రమలవంటి వాటిపై తోడికగా ఉద్యోగావకాశాలు సమకూర్చడానికి అభివృద్ధి చేసుకోవచ్చునని ఆమె అన్నారు.

—:o:—

ఎన్నికల నిబంధనల మార్పు

నాలుగు ప్రజాస్వామ్య పక్షాల ప్రతిఘటన

న్యూఢిల్లీ, జనవరి 21 : లోక్‌సభకు ఎన్నికలు జరగబోయే ముందు ఎన్నికల విధానాలకు మార్పులు చేస్తూ ఇచ్చిన నాలుగు పార్టీల ప్రముఖ నాయకులు నిన్న ఎన్నికల సంఘానికి ఒక లేఖ వ్రాశారు.

పోలింగ్, కౌంటింగ్ లెక్కింపు పద్ధతులను సవరించటానికి ఎన్నికల సంఘం ఆలోచిస్తున్నదనంటూ వచ్చిన వార్తల దృష్ట్యా వారు ఎన్నికల సంఘానికి రెండు లేఖలు వ్రాశారు.

ఎన్నికల చట్టాన్ని సవరిస్తూ రాష్ట్రపతి ఒక ఆర్డినెన్సును జారీ చేయాలని వచ్చిన ప్రతిపాదనపై చర్చించటానికి వెంటనే వివిధ పార్టీల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కూడా వారు కోరారు.

ఈ లేఖలో ఒక దానిపై శ్రీయుతుల ఏతాంజరదాస్ (జనసంఘం), రాజనారాయణ్ (ఎస్. ఎస్.సి.), ఎస్. డి. మిశ్రా (సంస్థా కాంగ్రెసు), ఆర్.సి. కూపరు (స్వతంత్ర) లు సంతకాలు చేయగా రెండవ దానిపై శ్రీయుతులు నాథ్‌పాయీ (జనసంఘం), గుండేకరు (స్వతంత్ర) రాజనారాయణ్ (ఎస్. ఎస్. సి.), ఎస్. డి. మిశ్రా (సంస్థా కాంగ్రెసు)లు సంతకాలు చేశారు.

—:o:—

కలకత్తా, జనవరి 21 : సుప్రీంకోర్టు స్థే ఉత్తర్వు దృష్ట్యా కాంగ్రెసులో రెండు వర్గాలకు రియ చిహ్నాలను కేటాయించటంలో తాను పరిశీలించవలసి ఉన్నదని ఎన్నికల ప్రధానాధికారి (శ్రీ ఎస్. పి. సేన్‌వర్మ నిన్న ఇక్కడ విలేకరులతో చెప్పారు.

పార్టీ విధానాలు మందు ముఖ్యం

సుప్రీంకోర్టు ఉత్తర్వుపై ప్రధాని ఇందిరాగాంధి వ్యాఖ్య

భువనేశ్వర్, జనవరి 21 : కాంగ్రెస్ ఎన్నికల చిహ్నం సమస్యపై సుప్రీంకోర్టు చేసిన ఉత్తర్వు గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న రాత్రి ఇక్కడ యధాలాపంగా వ్యాఖ్యానించారు.

శ్రీమతి గాంధి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ప్రధానాధికారి తీర్పును తమకు అనుకూలంగా యిచ్చారని, అయితే సుప్రీంకోర్టు ఆ తీర్పు ఆధారంపై స్టే విధించిన అన్నారు. అన్నింటికంటే పార్టీ విధానాలు, కార్యక్రమాలు ముఖ్యమని ఆమె చెప్పారు. పార్టీ సందేశాన్ని ప్రజలకు అందించాలనేదిగా కార్యకర్తలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

రానున్న ఎన్నికలను ఐకమత్యంతో క్రమశిక్షణతో ధైర్యంతో విశ్వాసంతో ఎదుర్కొనవలసిందిగా ఆమె ఉద్బోధించారు.

ఒరిస్సాలో వినవస్తున్న ప్రాంతీయతత్వ నినాదాలను ప్రధాని ఇందిరాగాంధి వ్యతిరేకించారు. రాష్ట్రపతి పాలనున్నా కీడుకలుగుతుందన్నారు.

రోహాంలోని బిర్లాల వ్యవసాయ క్షేత్రం

స్వాధీనానికి పంజాబ్ ప్రభుత్వం నిర్ణయం

చండీఘర్, జనవరి 21 : రోహాన్ నగరంలో బిర్లాల ఆధీనంలోగల విత్తనాల క్షేత్రం ఆవరణలను రద్దుచేస్తూ ఇచ్చిన మూడు మాసాల నోటీసు గడువు పూర్తి అయిన వెంటనే ఆ క్షేత్రాన్ని పంజాబ్ ప్రభుత్వం స్వాధీనపరచుకొంటుంది.

పంజాబ్ అసెంబ్లీలో కొత్త కాంగ్రెస్ సభ్యుల వాకౌట్

బడ్జెట్ ప్రసంగాన్ని హిందీ భాషలో ముద్రించనందుకు నిరసన : వాగ్యుద్ధం

చండీఘర్, జనవరి 21 : గురుముఖి భాషతోపాటు, హిందీలో ముద్రించిన ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం ప్రతులను తమకు అందజెయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఏదో మయోసరిని ఆలోచిస్తూ అందుకు నిరసనగా పంజాబ్ శాసన సభలో కొత్త కాంగ్రెస్‌కు, జనసంఘానికు చెందిన సభ్యులు కాసేపుంటే శాసన సభ్యులు పెక్కుమంది నిన్న సభనుంచి నిష్క్రమించారు.

ప్రభుత్వంవారు సభకు సమాచారాన్ని అందజేయకుండా విలపిచేసేటట్లుంటేస్తూ అంతకు ముందు కొత్త కాంగ్రెస్ (ప్రతిపక్షం) సభ్యులు యావన్మంది సభనుంచి నిష్క్రమించారు.

సభాపతి శ్రీ దర్బారాసింగ్ ఆర్థికమంత్రి శ్రీ బల్వంత్‌సింగ్‌ను ఏలిని బడ్జెట్ ప్రసంగాన్ని చదువవలసిందిగా కోరినప్పుడు ఎలువురు కొత్త కాంగ్రెస్ సభ్యులు లేచి గవర్నరు ప్రసంగం హిందీలోను, గురుముఖిలోనూ ముద్రితమైనదని, ఇప్పుడు బడ్జెట్ ప్రసంగం విషయంలో పద్ధతిని పూర్తిగా మార్చివేశారని పేర్కొన్నారు.

తమకు గురుముఖి భాషను చదవడంచేత కాదని అందుచేత హిందీ ప్రతులను సరఫరా చెయాలని వారు కోరారు. అకాలీదళ సభ్యులు, కొత్త కాంగ్రెస్ సభ్యులు ఒకరిమీద ఒకరు కేకలు వేసుకొన్నారు. అరుచుకొన్నారు. కొత్త కాంగ్రెస్‌లో ఇద్దరు కాసేపుంటే సభ్యులు గురుముఖి లిపిలో వున్న ప్రతులను గిరవాటువేసి సభనుంచి నిష్క్రమించారు.

అకాలీ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ మాట్లాడుతూ బడ్జెట్ ప్రసంగాన్ని గురుముఖిలోనో, ఇంగ్లీషులోనో, హిందీలోనో మాత్రమే ముద్రించి ప్రభుత్వం సరఫరా చెయగలదని మూడు భాషలలోను ముద్రించే వీలులేదని అన్నారు. కొత్తకాంగ్రెస్ సభ్యుల చర్య, పంజాబ్‌లోని అధికార భాషను అవమాన పరచడానికి ఉద్దేశించినదని ఆయన అన్నారు. ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తన ఎట్ల ప్రతిపక్ష వాయకుడు సభవారికి క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. కొత్త కాంగ్రెస్ సభ్యుడు కెప్టెన్ రతన్ సింగ్ మాట్లాడుతూ సభ్యుల నిష్క్రమణకు అర్థం పంజాబీ భాషను అగౌరవ పరచడంకాదని అన్నారు. ఈ దశలో ఉపముఖ్యమంత్రి శ్రీ కర్తార్‌సింగ్‌కు కొత్త కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సరూప్‌సింగ్‌కు మధ్య వాగ్యుద్ధం జరిగింది. వారు వెలిబుచ్చిన కొన్ని అభిప్రాయాలను రికార్డులనుంచితొలగించవలసిందిగా సభాపతి ఉత్తర్వు చేశారు.

ప్రధాని సభపై ఓట్లు లెక్కింపులో రాళ్ళ వర్షం

కొత్త పద్ధతి

వివిధ పార్టీలకు ఎన్నికల సంఘం సూచన

కటక్, జనవరి 21 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న సాయంకాలం ఇక్కడి ఒక బహిరంగసభలో మాట్లాడుతున్నప్పుడు కొంతమంది వ్యక్తులు వచ్చి సభపై రాళ్లు విసిరారు. ఫలితంగా ఇద్దరు పోలీసులకు స్వల్పంగా గాయాలు తగిలాయి. సభ మాత్రం నిర్విఘ్నంగా కొనసాగింది.

కొంతమంది వ్యక్తులు జీపులో వచ్చి వాళ్లని ప్రణాళికలోనే ఒరిస్సాలో రెండవ ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలని కోరుతూ నినాదాలు చేశారని, ఆ తర్వాత సభపై రాళ్లు విసిరారని పోలీసులు చెప్పారు. ఈ సందర్భములో ఎవివిధిమందిని నిర్బంధంలోనికి తీసుకున్నారు.

ఇందిరాగాంధి నిన్న రుచ్చట కీల్లమైదానంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తుండగా కొంతమంది యువకులు వల్లజిందాలు ఉపయోగించి ఒరిస్సాకు రెండవ ఉక్కు కర్మాగారం కావాలి ఇందిరాగాంధి నినాదాలు పోలంటూ కేకలు వేస్తూ సభలో అల్లరి చేయాలని ప్రయత్నం చేశారు. వాళ్లు కొన్ని రాళ్లు విసరగా అవి సభకులపై పడ్డాయి.

—:o:—

ఎన్నికల చిహ్నంపై కక్కన్ దరఖాస్తు

సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ, జనవరి 21 : కాంగ్రెస్ జోడెడ్లు ఎన్నికల గుర్తును ఏ పార్టీకి కేటాయించరాదని ఎన్నికల సంఘాన్ని నిరోధిస్తూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశమే తమిళనాడు సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కక్కన్ దాఖలు చేసిన దరఖాస్తు విషయంలోకూడా వర్తిస్తుందని సుప్రీంకోర్టువారు నిన్న పేర్కొన్నారు.

కేటాయించబడిన ఒక ఎన్నికల గుర్తు విషయంలో నిర్ణయం చేసే అధికారం ఎన్నికల సంఘానికి ఉన్నట్లుగా 1968 ఎన్నికల చిహ్నం ఉత్తర్వులోని 15వ పేరా సక్రమమేనని మద్రాసు హైకోర్టువారు యిచ్చిన తీర్పుపై శ్రీ కక్కన్ సుప్రీంకోర్టుకు అప్పీలు చేశారు.

సుప్రీంకోర్టులో అప్పీలు చేసిన తరువాత, కాంగ్రెస్ జోడెడ్లు గుర్తు ఏ పార్టీకి కేటాయించకుండా ఎన్నికల సంఘాన్ని నిరోధించాలని కోరుతూ శ్రీ కక్కన్ సుప్రీంకోర్టులో ఒక దరఖాస్తుకూడా దాఖలు చేశారు.

ఎన్నికల చిహ్నంపై కక్కన్ దరఖాస్తు

సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ, జనవరి 21 : కాంగ్రెస్ జోడెడ్లు ఎన్నికల గుర్తును ఏ పార్టీకి కేటాయించరాదని ఎన్నికల సంఘాన్ని నిరోధిస్తూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశమే తమిళనాడు సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కక్కన్ దాఖలు చేసిన దరఖాస్తు విషయంలోకూడా వర్తిస్తుందని సుప్రీంకోర్టువారు నిన్న పేర్కొన్నారు.

కేటాయించబడిన ఒక ఎన్నికల గుర్తు విషయంలో నిర్ణయం చేసే అధికారం ఎన్నికల సంఘానికి ఉన్నట్లుగా 1968 ఎన్నికల చిహ్నం ఉత్తర్వులోని 15వ పేరా సక్రమమేనని మద్రాసు హైకోర్టువారు యిచ్చిన తీర్పుపై శ్రీ కక్కన్ సుప్రీంకోర్టుకు అప్పీలు చేశారు.

సుప్రీంకోర్టులో అప్పీలు చేసిన తరువాత, కాంగ్రెస్ జోడెడ్లు గుర్తు ఏ పార్టీకి కేటాయించకుండా ఎన్నికల సంఘాన్ని నిరోధించాలని కోరుతూ శ్రీ కక్కన్ సుప్రీంకోర్టులో ఒక దరఖాస్తుకూడా దాఖలు చేశారు.

నైనిటాల్ స్థానం

సి. బి. గుప్తాకు కేటాయింపు

న్యూఢిల్లీ, జనవరి 21: ఉత్తరప్రదేశ్ లోని నైనిటాల్ నియోజక వర్గాన్ని ప్రజాస్వామిక పక్షాల బాటమీ శ్రీ సి. బి. గుప్తాకోసం ఖరారుచేసి కేటాయించి వుంచింది. శ్రీ గుప్తా తీవ్రమైన గుండెపోటు కారణంగా ఆక్కడ చికిత్స పొందుతున్నారు. దేశీయాంగ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ కొత్త కాంగ్రెస్ అభ్యర్థిగా ఆ నియోజకవర్గంనుంచి పోటీ చేయనున్నారు.

ఆసుపత్రిలోనే వుండి ప్రచారం చేసుకోవడం తప్పనిసరి అయినప్పటికీ శ్రీ గుప్తా విజయం సాధిస్తారని తమ విశ్వాసమని, ప్రజల నమ్మకం ఒకటి పెట్టి రాష్ట్ర పార్టీ పేర్కొన్నారు.

సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విజలింగప్ప, ఉత్తరప్రదేశ్ శాఖ అధ్యక్షుడు శ్రీ బనారసీదాస్ మొదలు ఉరయం శ్రీ గుప్తాను కలుసుకొనగా, రాష్ట్ర అభ్యర్థుల జాబితాను ప్రజల నమ్మకం సంపాదించేలా మార్చవలసిందని ఆయన వారిని కోరారు.

పాట్నా సైన్స్ కళాశాల దగ్గం

సాయుధ సశస్త్ర పోలీసులు దుండగం

పాట్నా, జనవరి 21 : సాయుధ సశస్త్ర పోలీసులు పహరాచేయబడుతున్న ఆరుగురు వ్యక్తులు మొన్న రాత్రి పాట్నా సైన్సు కళాశాలలో ప్రవేశించి కాపలాదారుగా పనిచేస్తున్న కాశాల అంతటా మండే ద్రవాన్ని పరజిమ్మి నిప్పంటించారు.

కళాశాల ప్రిన్సిపాల్ పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ మొత్తం రికార్డులు పత్రాలు, సిద్ధాంతవ్యాసాలు, టెలిఫోన్లు, ఇతర సామానులు తగులబడిపోయాయని, అగ్నిమాపక దళంవారు ఆరు గంటలపేపు మంటలతో పోరాడి నిన్న తెల్లవారు రూమున ఆదుపులోకి తేగలిగారని చెప్పారు.

పోలీసులు ఆ ప్రాంతంలోకి రావడానికు వీలు కాకుండా చేసి పాయుధ కాపలా పెట్టారు. కళాశాలను నిన్నటికి మూసివేశారు.

—:o:—

ఓటర్ల జాబితా సవరణ

ఢిల్లీ హైకోర్టుచే పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ, జనవరి 21 : ఎన్నికలకు తేదీలను సిఫార్సు చేసేప్పుడు 1971 జనవరి 1 వ తేదీనాటికి నోటింగ్ అర్హతగలవారిని మూడా నోటర్ల జాబితాలో చేర్చవలసిందిగా ఎన్నికల సంఘానికి ఆదేశాలుఇవ్వాలని కోరుతూ అఖిలభారత జనతాపార్టీ (శ్రీలజ్జపేపసీ దాఖలు చేసిన రిట్ దరఖాస్తును ఢిల్లీ హైకోర్టు నిన్న తోసిపుచ్చింది.

ఈ దరఖాస్తులో ఎన్నికల పరిశీలనాంశాలు లేవని వివరణ జరిపిన తరువాత ప్రధాన న్యాయమూర్తి శ్రీ సి. ఎల్. అగర్వాల్, న్యాయమూర్తి పోస్టు పేర్కొన్నారు.

లోక్‌సభను రద్దు చేస్తూ రాష్ట్రపతి డిసెంబరు 27 న ఉత్తర్వు జారీ చేశారని, నోటర్ల జాబితాలను సవరించటానికి కనీసం 70 రోజులు అవసరమని, నోటర్ల జాబితాలు తిరిగి సవరిస్తే ఎన్నికలు 1971 ఏప్రిల్‌లోనే జరపవలసి వస్తుందని దానివలన 1971 ఎన్నికల విషయంలో రాజ్యాంగ సంక్షోభం నిర్మాణమవుతుందని ఎన్నికల సంఘం కార్యదర్శి శ్రీ సి. బి. సేన్ పేర్కొన్న అంశాలను న్యాయమూర్తులు అంగీకరించారు.

ప్రధానికి విశాఖ కృతజ్ఞత

విశాఖపట్నం, జనవరి 21: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి ఈనాటి రేవుపట్నం, రేపటి ఉక్కు పట్నం అయిన విశాఖపట్నం బహుమతి అయిన స్వాగతం ఉచ్చరించింది.

ఇందుకు ప్రత్యేకమయిన కారణం వున్నది. ప్రధాని శ్రీమతి గాంధి ఇక్కడ ఉక్కు మిల్లు నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారు.

విమానాశ్రయంనుంచి, మిల్లు స్థలంవరకు గల 14 మైళ్ల రహదారి పొడవునా ప్రధాని పర్యటన చేసిన కృషికి కృతజ్ఞతలు ప్రకటించే పతాకాలు లెక్కలేనివి రోడ్డుకు అడ్డంగా వేలాడదీయబడి ఉన్నాయి. ఉక్కు మా లక్ష్యం. అదేమో అత్మ కృతజ్ఞతాపూర్వక మయిన విశాఖ అభివాదం తెలుపుతోంది అనే నినాదాలుగలబ్యానర్లు కూడా కన్పించాయి.

శ్రీమతి ఇందిరాగాంధి మూడు సంవత్సరాల క్రితం ఇదే పట్టణాన్ని సందర్శించినప్పుడు ఉక్కు మిల్లు కావాలి అనే నినాదాల బ్యానర్లు అగుపించాయి.

శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ బహిరంగ సభలో మాట్లాడినప్పుడు వేదికకు అభిముఖంగా ఉక్కు అనే మాటగల ఎర్రని నియోన్‌లైట్ చిహ్నం వెలుగుతూ కన్పించింది.

—:o:—

శ్రీ బిదికె లక్ష్మీనారాయణ

పార్వతీపురం నుంచి సి. పి. ఐ. అభ్యర్థి

హైదరాబాద్, జనవరి 21 : లోక్‌సభకు జరిగే మధ్యంతర ఎన్నికలలో శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం గిరిజన రిజర్వు నియోజకవర్గం నుంచి సి. పి. ఐ. అభ్యర్థిగా శ్రీ బిదికె లక్ష్మీనారాయణ పోటీ చేస్తారని సి. పి. ఐ. ఆంధ్రప్రదేశ్ సమితి నిన్న ప్రకటించింది.

—:o:—

ఆహారధాన్యాల వాణిజ్యం జాతీయం

పంజాబ్ ప్రభుత్వం సంకల్పం

చండీఘర్, జనవరి 21 : రాష్ట్రంలో ఆహార ధాన్యాల వాణిజ్యాన్ని మూడేండ్లలో పూర్తిగా జాతీయం చేయాలని పంజాబ్ ప్రభుత్వం సంకల్పించింది.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ దిల్బంత్‌సింగ్ నిన్న రాష్ట్ర శాసన సభలో ఈ సంగతి ప్రకటించారు. 1970—71 సంవత్సరానికి సంబంధించిన రు. 46.43 కోట్ల అనుబంధ పద్దులపై చర్చ జరిగినప్పుడు సభ్యులు ప్రస్తావించిన కొన్ని అంశాలకు జవాబుగా ఆయన పైవిషయం తెలిపారు.

మల్లాది ఫణిభూషణ రావు సేవలు

ఏలూరులో జోహారు

విజయవాడ, జనవరి 21 : నిర్భయంగా వ్యవహరించే ప్రజాపోటవంగల పత్రికా రచయిత, నిస్వార్థ ప్రజాసేవకుడు, గాంధి పర్వత అభివృద్ధికి జీవితం అంకితంచేసి జీవితాన్ని బలిచేసుకున్న ధన్యజీవి శ్రీ మల్లాది ఫణిభూషణరావు అని నిన్న సాయంత్రం గాంధి నర్వతం సీటింగు హాలులో జరిగిన స్మారక సభలో వక్తలు జోహార్లు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సభకు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ వీర్ల వెంకటేశ్వరరావు శ్రీ ఫణిభూషణరావు రాయాచిత్రాన్ని ఆవిష్కరించారు.

ఆయన చిరస్మరణీయంగా వుండేట్టు ఒక గ్రంథం ప్రచురించాలనని డాక్టరు కె.ఎల్.రావు సూచించారు.

శ్రీయుతులు ముక్కామల నాగభూషణం, డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు, కొల్లిపర్తి రాజగోపాలరావు డాక్టరు జె. శంకర్, పి. వి. ఎస్. రామకృష్ణ, కాకరపర్తి భావనారాయణ, టి. ఆదినారాయణ డి. రాధాకృష్ణమూర్తి, పి. లోకారావు, మల్లెల శ్రీరామమూర్తి, నాగంటి సూర్యనారాయణ, పైడిపాటి సుబ్బరామశాస్త్రి, పేటబాపయ్య, ఉప్పల రాజగోపాల కృష్ణయ్య, వణుకూరి వెంకట సుబ్బారావు ప్రసంగించారు.

శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య సందేశాన్ని పం

దక్షిణాఫ్రికాకు ఆయుధసరఫరాపై తొందరపాటు నిర్ణయం తగదు

బ్రిటన్‌కు స్వరణ్ సింగ్ హెచ్చరిక

సింగపూర్ జనవరి 21

కామన్వెల్త్ పరిశీలక సంఘం నివేదిక సమర్పించడానికి ముందే దక్షిణాఫ్రికాకు ఆయుధాలు సరఫరా చేస్తున్నట్లు బ్రిటన్ ప్రకటిస్తే పరిశీలక సంఘం నుంచి భారత్ వైదొలగ గలదని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ హెచ్చరించారు.

హిందూ మహాసముద్రంలో వాణిజ్య నౌకల ప్రయాణ భద్రత సమస్యతో పాటు దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరా సమస్యపై కూడా చర్చించక పోతే పరిశీలక సంఘం పట్ల తమకు ఎంత సూత్రం అనుకున్నా ఉండబోదని కూడా ఆయన చెప్పారు.

కామన్వెల్త్ ఏకగ్రీవంగా తెలిపిన అభిప్రాయాన్ని లోపెస్పుచ్చి బ్రిటన్ గనుక తొందరపాటు చర్యలు తీసుకుంటే అయుధాల విక్రయం సమస్య పై చర్చించబడిన పరిశీలక సంఘం నుంచి భారత్ ఉపసంహరించుకోవ గలదని భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ వేడుక్కడ హెచ్చరించారు.

దక్షిణాఫ్రికాకు ఆయుధాల విక్రయం ప్రతిపాదన గురించి కామన్వెల్త్ దేశాలు వెలిబుచ్చిన అభిప్రాయాలను బ్రిటన్ చిత్తశుద్ధితో పరిశీలించబడుతున్న అవగాహనతోనే పరిశీలక సంఘంలో చేరడానికి భారత్ అంగీకరించినదని ఆయన చెప్పారు.

నేటి ఉదయం జరిగిన కామన్వెల్త్ ప్రధానుల మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ స్వరణ్ సింగ్ పై విషయాలు చెప్పారు.

ఆఫ్రికా దక్షిణ భాగంలో పరిస్థితి పై చర్చ జరిగింది. బ్రిటిష్ ప్రధాని హీత్, కెనడా ప్రధాని ట్రూడోలతో సహా తొమ్మిది మంది వక్తలు ప్రసంగించారు.

శ్రీ స్వరణ్‌సింగ్ తన ప్రసంగంలో ఇలా పేర్కొన్నారు :

"కామన్వెల్త్‌లోని ఇతర సభ్య దేశాలకు వలె బ్రిటన్‌కు కూడా అంతర్జాతీయ రక్షణ విధానం పై అనుసరిస్తున్న చర్యలు తీసుకునే హక్కు వున్నప్పటికీ, దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరా అంటే ముఖ్యమైన సమస్యపై కామన్వెల్త్‌లోని అన్ని సభ్య దేశాలు తీవ్రమైన అభిప్రాయాలను బ్రిటన్ శ్రద్ధగా పరిశీలించ గలదని ఆశిస్తున్నాము.

కామన్వెల్త్ నియమించిన పరిశీలక సంఘం నిష్ప్రయోజనమయ్యే పరిస్థితి రాదని కూడా భారత్ ఆశిస్తున్నది. ఈ అభిప్రాయంతోనే పరిశీలక సంఘం ఏర్పాటు ప్రతిపాదనను మేము అంగీకరించాము. కాని పరిస్థితి [illegible] లేక కొత్త ప్రతిపాదనలు వస్తాయా పరిశీలక సంఘం నుంచి వైదొలగే విషయమై మేము తిరిగి ఆలోచిస్తాము.

ఈ పరిశీలక సంఘంలో భారత్, కెన్యా, మలేసియా, నైజీరియా, జమైకా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాలు సభ్యులుగా వున్నవి.

"బ్రిటన్, మరి కొన్ని దేశాలు దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరా చేయడానికి ప్రయత్నించడం వల్ల భారత్ తీవ్రాందోళన పొందుతున్నది. దక్షిణాఫ్రికాకు కావలసింది ఆయుధాలు కాదు. ఆయుధాలు దానికి అసలే అక్కర్లేదు. అయితే అభివృద్ధి కావలసింది. దక్షిణాఫ్రికాకు సమాజంలో గౌరవ ప్రతిష్ఠలు పునరుద్ధరించుకోవాలని, బ్రిటన్‌వంటి ఆయుధాలు పొందడం ద్వారా ప్రతిష్ఠ సంపాదించాలని ప్రయత్నిస్తున్నది.

సైమన్‌స్టౌన్ ఒప్పందాన్ని శ్రీ స్వరణ్ సింగ్ ప్రస్తావించి ఇలా అన్నారు:

"ఈ ఒప్పందం ద్వారా బ్రిటన్ దక్షిణాఫ్రికాకు ఆయుధాలు విక్రయించాలన్న విబంధన యేదీ లేదు. భారత్ గట్టిగా విశ్వసిస్తున్నది. ఆ చర్య బ్రిటన్ రక్షణ ప్రయోజనాలకు తోడ్పడదు కాదు. హిందూమహాసముద్రంలో తన వాణిజ్య నౌకల ప్రయాణాలకు పోలియట్ యుద్ధ నౌకలవల్ల ప్రమాదం వున్నట్లు బ్రిటన్ చిత్రిస్తున్నది. దీన్ని సాకుగా చూపి జాతి వివక్షణ విధానం గల దక్షిణాఫ్రికాకు ఆయుధాలు విక్రయించాలని బ్రిటన్ తలపెట్టింది.

కామన్వెల్త్ సమైక్యంగా కొనసాగడానికి తోడ్పడుతున్న ప్రాథమిక సూత్రాలను బ్రిటన్ విస్మరించరాదని కోరుతున్నాను.

ఆఫ్రికాలో పోర్చుగల్ వలస విధానానికి దక్షిణాఫ్రికా అన్ని విధాల తోడ్పడుతున్నది. పోర్చుగల్ విధానాలను పూర్తించడానికి దాని మిత్ర దేశాలు ప్రయత్నించకపోతే మొజాంబిక్, అంగోలాలలో కొనసాగుతున్న విముక్తి పోరాటాలు మరింత తీవ్రతరం కాగలవు.

రొడీషియాలో మెజారిటీ ప్రజల ప్రాథమిక హక్కులను నిరాకరిస్తున్న క్షీణజాతి మైనారిటీ ప్రభుత్వం కొనసాగడానికి వీలు లేదు.

అంటూనే (రొడీషియా), మొజాంబిక్, అంగోలా ప్రజల స్వాతంత్ర్య పోరాటాలకు భారతదేశం అన్ని విధాల మద్దతు ఇస్తుంది.

కామన్వెల్త్ సభలో సంక్షోభం ముగియ లేదని, ఆఫ్రికా దక్షిణ భాగంలో జాతి వివక్షణ సమస్యలన్నా, హిందూ మహా సముద్రం భద్రత, కామన్వెల్త్ ముపాయిదా ప్రకటనలు చర్చకు వచ్చినప్పుడు సంక్షోభం తలెత్తుతుందని భారత్ ఆశిస్తున్నది.

కామన్వెల్త్ సమావేశం నుంచి రెండు గంటలకు మహాసభ ప్రారంభమైంది.

రాజీ ప్రతిపాదనలు రూపొందించడానికి భారత్ గట్టిగా కృషి చేసింది. ఆఫ్రికా దేశాలను కూడగట్టుకుని రావడానికి భారత్ కృషి చేసింది.

బ్రిటన్, తదితర ఐరోపా దేశాలతో వాణిజ్య సంబంధాలు తెంచుకునే విషయమై ఆఫ్రికన్ దేశాలు యోచిస్తున్నట్లు తెలుపుతూ ఆఫ్రికా దేశాలు ఆయుధాలు సరఫరా చేయడం ఆపకపోతే ఆఫ్రికా దేశాలు ఆయుధాల సరఫరా చేస్తాయని ఆఫ్రికా ప్రతినిధులు హెచ్చరించారు.

జనసంఘంలో చేరడానికి భానుప్రకాశ్ కారణాలు

న్యూఢిల్లీ, జనవరి 21 : తన అతివాదాన్ని వ్యతిరేకించాలన్న స్థిర సంకల్పంతో ఉన్నందువల్లనే తాము జనసంఘంలో చేరామని నరసింగర్ మాజీ సంస్థానాధీశుడు శ్రీ భానుప్రకాశ్‌సింగ్ నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో తెల్పారు.

ఇదివరలో కేంద్ర ఉపమంత్రిగా ఉండి, ఇటీవల కొత్త కాంగ్రెసు నుంచి రాజీనామా చేసిన శ్రీ సింగ్ భోపాల్ నుంచి లోక్ సభకు పోటీ చేస్తున్నారు. తాను తన భవిష్యత్తు రాజకీయ కార్యకలాపాలకు జనసంఘాన్ని ఎందుకు ఎన్నుకున్నది అయన వివరించారు.

అతివాదాన్ని తాము వ్యతిరేకించడానికి కారణం అతివాద శక్తులు సమాజంలో తీసుకురాదలచిన మార్పులను తాము అంగీకరించలేనివి కావడం కాదని, వారు అనుసరించే పద్ధతులను అవ్యవస్థను, గందరగోళాన్ని సృష్టించే వారికి వారు నిరంతరం బాహాటంగా ఘర్షణను ప్రోత్సాహిస్తున్న మాత్రమే తాము వ్యతిరేకిస్తున్నామని ఆయన తెల్పారు.

మార్పు రావాలని తాము కోరుతున్నామని, అయితే దీనికొరకు, కనబడాలని తాము ఇష్టపడుతూ దానిని సాధించాలని శ్రీ భానుప్రకాశ్ అన్నారు.

మార్పులు తీసుకురావడానికి దురుద్దేశ్య పూరిత సంఘం సూచించే పద్ధతులన్నీ జాతియత భావాన్ని బలహీనపరచే పద్ధతులు, తోడూ నేడు ఏకీభవించజాలను. యధేచ్ఛగా కొనసాగాలనే వారితో కూడా కలుపలేను అని ఆయన వివరించారు.

భోపాల్ స్థానానికి శ్రీ భానుప్రకాశ్‌సింగ్ ఎదుర్కొనబోతున్న వచ్చే ప్రత్యర్థులలో కొత్త కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి డా. శంకర్ దయాల్ శర్మ ఒకరని బలించబడుతోంది.

లోక్‌సభకు విద్యార్థి ప్రతినిధి పోటీ

బాండ్ అవగా షాన్‌కానరీ ది హిల్ మొదలైన ఇతరచిత్రాల్లోను నటించాడు. ఒక చిత్రంలో లూటీకోరు వేషమూ వేశాడు. ఇప్పుడు డ్యూక్ ఆండర్‌సన్ షేం చేస్తున్నాడు. ఈ డ్యూక్ ఆండర్‌సన్ బ్రహ్మాండమైన 10 లక్షల డాలర్ డోపిడీకి సారథ్యం వహించినవాడు ఆ పాత్ర షాన్ కానరీకి వచ్చింది.

నీతి నిజాయితీ

శ్రీ సంజీవిమూవీస్ అనే కొత్త సంస్థ నీతి నిజాయితీ అనే సాంఘిక చిత్రాన్ని తీయాలని సంకల్పించారు. మార్చినెల మండి షూటింగ్ ప్రారంభం కానున్న యీ చిత్రానికి నిర్మాతలు హెచ్. వి. సంజీవరెడ్డి, ఎం. లక్ష్మీకాంతరెడ్డి. దర్శకుడు, సంగీతం శ్రీనివాస రావు, రచయిత సింగళి నాగేంద్రరావు సంగీతం ఎస్. రాజేశ్వరరావు.

నీళ్లు-మీకు ఎచటకు కావలసియున్నా



విల్లర్స్ ఇంజిన్ పంపు సెట్ల వల్ల సిద్ధం

● విల్లర్స్ ఇంజిన్ పంపు సెట్ ఒక చోటినుండి మరియొక చోటికి సులభంగా కొని పోవబడగలదు—కనుక రైతులకు ఎచటకు కావలెనో అచట నీళ్ల సిద్ధం. ● విల్లర్స్ ఇంజిన్ పంపు సెట్ కొనేటప్పుడు రైతులు ఆరంభపు స్వల్ప పెట్టుబడిని వెచ్చింతురు—అయినమా అత్యధిక లాభము కోసం ఎక్కువ ఫల సాయమును పొందుదురు. ● విల్లర్స్ ఇంజిన్‌లు, పిండి మరలు, గానుగలు, జెనరేటింగ్ సెట్లు మరియు తదితర యంత్ర ఉపకరణములకు విద్యుచ్ఛక్తి నిమిత్తం కూడ ఉపయోగించ బడగలవు. ● దేశమంతటా గ్రీవ్స్ వారి అమ్మకాల అనంతర సర్వీస్ లభిస్తుంది ● విల్లర్స్ ఇంజిన్ విడిభాగములు విరివిగా లభించుచున్నవి.

మాడల్స్ 25 ఎన్.పి.టి. . 12 ఎన్.పి.టి.

పెట్రోల్‌తో / కిరసనాయిల్‌తో నడుస్తుంది.

అమ్మే వారు, సర్వీస్ చేయువారు,

గ్రీవ్స్ కాటన్ అండ్ కం. లి.,

AAA. GV. 48 Th.

GREAVES

అనుమతి పొందిన డీలర్లు!

మెసర్స్ ది అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ కంపెనీ, మెయిన్ రోడ్, కాకినాడ తూ.గో. జిల్లా * మెసర్స్ శివ ఇంజినీరింగ్ కంపెనీ, స్టేషన్ రోడ్, గుంటూరు * మెసర్స్ శ్రీ లక్ష్మి హార్డ్‌వేర్ మార్ట్ గాంధీ బజారు, అనంతపురం * మెసర్స్ కాకతీయ ఇంజినీరింగ్ కార్పొరేషన్, జె. పి. ఎన్. రోడ్, వరంగల్ * మెసర్స్ [illegible] ఇంజినీరింగ్ కంపెనీ, రాజమండ్రి రోడ్, సికింద్రాబాద్ * మెసర్స్ విజయ ఎరన్ మార్ట్, మెయిన్ రోడ్ [illegible]

గోల్డెన్ పిక్చర్సువారి షూటింగు డిశంబరు 12 వ తేదీ మద్రాసు విక్రమ్ స్టూడియోలో ప్రారంభమయింది. ఈ చిత్రంలో ఉపనాయక పాత్రధారి, ప్రొడక్షన్ కంట్రోలు అరు కొండిశెట్టి రామారావు. బి. ఎస్. నారాయణ, రాజశ్రీ, నిర్మాత పోతినరాములు, నిర్మాత వెంకటస్వామి నాయుడు, పోతిన నీలారాములు ముప్పగువారున్నారు. శ్రీ దూంజేశ్వరరావు కెమెరా స్విచ్ ఆన్‌చేయగా జి. వి. యన్. రాజ కాన్ కొట్టారు.

చికాగోలో గాంధీజీపై తపాలా బిళ్ళల ప్రదర్శనం

న్యూఢిల్లీ, జనవరి 21: అమెరికాలోని చికాగోలో గాంధీజీ గౌరవార్థం తపాలా బిళ్లల ప్రదర్శనం ఒకటి జనవరి 26 నుంచి ఫిబ్రవరి 12 దాకా జరుగుతుంది.

మహాత్మాగాంధి శతజయంతి కమిటీ గ్రేటర్ చికాగో అనే సంస్థ వారు యీ తపాలా ఏర్పాటు చేస్తున్నారు.

వెంకటగిరి తాలూకాలో అభివృద్ధి కార్యక్రమాలు

విద్యుత్ సరఫరాభివృద్ధికి పరిశ్రమలకు రు. 1 కోటి మంజూరు

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, జనవరి 21: వెంకటగిరి తాలూకాలో విద్యుత్ సరఫరాభివృద్ధికి పరిశ్రమలకు గాను రు. 1 కోటి మంజూరు చేసినట్లు ప్రదాతకా సంఘం సభ్యుడు శ్రీ వెంకటప్పయ్య యిటీవల ఢిల్లీలో చెప్పారు.

సోమశిల ప్రాజెక్టు విషయం దర్యాప్తు జరుగుతున్నదని కూడా ఆయన చెప్పారు.

కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ సహాయమంత్రి డా. కె. ఎల్. రావు కూడా పై విషయాన్ని తెలియ చేశారు.

సోమశిల ప్రాజక్టు విషయం దర్యాప్తు చేసి, త్వరలో దానిని అంగీకరించేట్లు చేస్తానని ఆయన చెప్పారు.

ప్రాజక్టుకు మాత్రం రు. 6 కోట్లు అవుతుందని, కొండలతో నిర్మితమై సహజమైన పట్టిదిగా ఫుంటుందని, స్థలసేకరణకు లేదా పరిహారం క్రింద సుమారు రు. 15 కోట్లు అవుతుందని, ఎకరాకు రు. 300 లు చొప్పున అభివృద్ధి పన్ను యిస్తామన రైతులు చెప్పినందుకు సంతోషిస్తున్నామని రైతులు చెప్పినందుకు సంతోషిస్తున్నామని డా. కె. ఎల్. రావు చెప్పారు.



మొన్న 17వ తేదీన కృష్ణాజిల్లా అంపాపురం డ్రైనేజి పథకానికి శంకుస్థాపన జరిగినప్పుడు చిత్రంలో ఇరుగు కేంద్ర మంత్రి డా. కె.ఎల్. రావు, రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం, కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, చీఫ్ ఇంజనీర్ శ్రీ సూర్యనారాయణ (సభ్యులను చూడవచ్చు.

హరిజన బాలిక అపహరణ

భోనగిరి పోలీసులచే నిందితుని అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 21: కృష్ణారెడ్డి అనే వ్యక్తి హైదరాబాద్ నుంచి తీసుకు వెళ్లిన ఏడుగురు గొండాల సహాయంతో, భోనగిరి తాలూకా త్రిముల్లపూర్ గ్రామంలో ఒక పేద హరిజన కుటుంబాన్ని బెదిరించి, వారి కుమార్తెను అపహరించిన ఉదంతం, పోలీసు దర్యాప్తులో బయట పడింది.

గడచిన డిసెంబరు: ఆరవ తేదీన కృష్ణారెడ్డి, గొండాలు ఆ బాలిక తలిదండ్రుల యింటి తలుపు తట్టారు. ఆ తర్వాతి వారు ఆమె తల్లిదండ్రులను కొట్టి ఆ గందరగోళంలో అమ్మాయిని అపహరించారు.

పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ వి. ఎన్. సత్యనారాయణ పర్యవేక్షణలో భోనగిరి పోలీసులు జనవరి 5న కృష్ణారెడ్డిని పట్టుకున్నారు. భోనగిరికి ఏడు మైళ్ల దూరంలోగల దూదగిరిగుట్ట దేవాలయం వద్ద అమ్మాయి బాలిక లభ్యమైంది. గొండాల కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు.

రు. 21 లక్షలతో ప్రొద్దుటూరు తాలూకాలో సాంద్ర అభివృద్ధి పథకం అమలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 21: కొత్తగా బావులను త్రవ్వి, పంపు సెట్లను అమర్చి భూగర్భ జలాలను వినియోగంలోకి తెచ్చి ఎక్కువ ప్రాంతాన్ని మాగాణి సాగు క్రిందకు తీసుకొనిరావటంలో రైతులకు తోడ్పడేందుకు రు. 21 లక్షల ఖర్చుతో ప్రాంతీయ సాంద్ర అభివృద్ధి పథకాన్ని ప్రొద్దుటూరు తాలూకాలో అమలుకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర భూమితనఖా బ్యాంకు మంజూరుచేసింది 89 గ్రామాలు ఈపథకం క్రిందకు వస్తాయి.

రాయలసీమలోని ఇతర బ్లాకులవలెనే ప్రొద్దుటూరు బ్లాకుకూడా మెట్ట ప్రాంతంగా ఉంటున్నది. అనేక గ్రామాలకు వర్షాధారమైన చెరువులే ఇరిగేషన్ సదుపాయంగా ఉంటున్నవి. వర్షంపైనే ఆధారపడే బావులు, ఊట కాలువలు నమ్మదగినవిగా లేవు. భూగర్భ జలాలను వినియోగించాలనే కుతూహలం రైతులలో ఎక్కువగా ఉంటున్నది.

1968 ఆగస్టు నుండి అయిదేళ్ల పాటు ఈ పథకం అమలులో ఉంటుంది. ఈ మొత్తం అంతను 200 బావుల త్రవ్వకానికి 150 ఆయిలు ఇంజనుల అమరికకు, 100 ఎలక్ట్రిక్ మోటార్ల సర్దుబాటుకు, 100 పాత బావులను లోతు చేసి మరమ్మత్తు చేయడానికి, 100 ఎకరాల పునరుద్ధరణకు వినియోగిస్తారు. ఇవిగాక రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డువారి డిపాజిట్ పథకం క్రింద అడ్వాన్సులు ఇవ్వడానికి రూ. 1.50 లక్షలు ఉద్దేశింపబడింది. దీనితో వ్యవసాయదార్లకు వెయ్యినుంచి 2500 రేటు చొప్పున సర్వీసు కనెక్షనులు, ఎలక్ట్రిసిటీ సంపాదించి పెట్టడానికి వీలవుతుంది.

రెండు సంవత్సరాల నాలుగు నెలల అమలు పథకంలో ప్రాంతీయాభివృద్ధి పథకం ప్రభావం తాలూకాపైన చెప్పుకోదగినంతగా ఉంది. 1970 డిశంబరు 31 వరకు ఈ పథకాన్ని అమల జరుపుతున్న ప్రొద్దుటూరు ప్రాథమిక భూమితనఖా బ్యాంకు బావులు త్రవ్వడానికి, ఆయిల్ ఇంజనులు, ఎలక్ట్రిక్ మోటార్లు కొనుగోలుకు, పాత బావుల అభివృద్ధికి, భూమి పునరుద్ధరణ డిపాజిట్ పథకం ద్వారా సర్వీసు కనెక్షనులు ఇప్పించడానికి మొత్తం రు. 20.90 లక్షల మంజూరుచేసి ఉంది. దాంతో 13 కొత్త బావుల నిర్మాణాలు పూర్తయినాయి. 110 బావుల మరమ్మత్తు జరిగింది. ఇరిగేషన్ బావులకు 159 ఆయిల్ ఇంజనులు, 184 ఎలక్ట్రిక్ మోటార్లు అమర్చబడినాయి.

భూమిని సాగుకు లాయకి చేయడానికి, గ్రామీణ విద్యుద్దీకరణకు రు. 1,70,000 ఖర్చు జరిగింది. మొత్తం 89 గ్రామాలకు ఇంతవరకు 79 గ్రామాలలో ఈ పథకం అమలు జరుగుతున్నది. వివిధ పథకాలకు మంజూరయిన రు. 20—80 లక్షలలో రు. 16 లక్షల వరకు ఖర్చు అయింది. మిగిలిన రెండున్నర సంవత్సరాలలో నిర్ణీత లక్ష్యాలను సాధించడానికి నిరంతర కృషి జరుగగలదని భూమితనఖా బ్యాంకు (పతినిధి ద్వారా తెలిసింది. మిగిలిన 10 గ్రామాలను కూడా ఈ పథకం క్రిందకు తీసుకుని రావటం జరుగుతుంది. ఈ తాలూకాలోని నల్లరేగడి ప్రాంతాలలో ఈ పథకం ప్రభావం విశేషంగా కనపడుతున్నదని ఆయన చెప్పారు.

ఏలూరు తాలూకా గీత కార్మిక సంఘం

ఏలూరు, జనవరి 21: ఏలూరు తాలూకా గీత కార్మిక సంఘ మహాసభ ఇటీవల ఇక్కడ శ్రీ శిరిగిబత్తిన రామయ్య అధ్యక్షతన జరిగింది. సుమారు 2 వేల మంది హాజరైన ఈ మహాసభలో గీత కార్మికుల సాధక బాధకములను గురించి, వాటి నివారణోపాయములను గురించి శ్రీయుతులు అవగాని సౌభాగ్యరావు, బెజవాడ అర్జునరావు, వీరమల్లు వెంకటేశ్వరరావు, జక్కంసెట్టి మణిభూషణరావు, జక్కంసెట్టి వరసింహమూర్తి, మరీదు దశరథరామయ్య, జంపన సుబ్బారావు వివరించారు. తాలూకా గీత కార్మిక సంఘానికి అధ్యక్షులుగా శ్రీ చిటిబొమ్మ రంగారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ జంపన సుబ్బారావు, కార్యదర్శులుగా శ్రీ జక్కంసెట్టి మణిభూషణరావు, మరీదు దశరథరామయ్యలు ఎన్నికైనారు.

(స్వ. వి.)

ప్రత్తి పైరు అభివృద్ధికి కృషి

మిలులవారు దృఢపడాలని వ్యవసాయమంత్రి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 21: నీటి పారుదల వనరులు గల భూములలో ప్రత్తి పైరు ఎక్కువగా వేయాలని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం పేర్కొన్నారు. వర్షాధారంగల ప్రాంతాలకు అధిక సస్యాన్ని యిచ్చే రకాలను అందజేయాలన్నారు. ప్రతి సంవత్సరం రైతులకు నూలు మిల్లుల వారు సబ్సిడీలు, ఋణాలు యిచ్చి సహాయ పడాలని ఆయన చెప్పారు.

ప్రత్తి, నారలకు సంబంధించిన రాష్ట్ర సంఘం సమావేశం నిన్న యిక్కడ జరిగింది వ్యవసాయ మంత్రి దానికి అధ్యక్షత వహించారు.

వ్యవసాయ శాఖ అదనపు డైరక్టరు డాక్టర్ కదిరుద్దీన్‌ఖాన్, తదితర అధికారులు, అనధికార సభ్యులు, నూలు మిల్లుల ప్రతినిధులు, భారతి ప్రత్తి మిల్లుల సమస్యా ప్రతిపాదన ఎగ్జిక్యూటివ్ అధికారి, దక్షిణ భారత మిల్లుల సంఘం కార్యదర్శుల సమావేశానికి హాజరయినవారు.

వాగార్జునసాగర్ ప్రాజక్టు ప్రాంతంలో పండుగు పంట ప్రత్తి అభివృద్ధికి గల అవకాశాలను డాక్టర్ రుద్దీన్‌ఖాన్ వివరించారు.

రాష్ట్రంలో ప్రత్తి, నార పంటల అభివృద్ధి విషయం వ్యవసాయ శాఖ ప్రధాన కార్యాలయ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎం. డి. జైనుల్లాబిద్దిన్ వివరించారు. కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఎం. సి. యు—5 రకం పదివేల ఎకరాలలో పండిస్తున్నారన్నారు. గత సంవత్సరం ఈ రకం 130 ఎకరాలలో మాత్రమే పండించారన్నారు.

ప్రత్తి విస్తరణకు ధైర్యంగా ముందుకు పోయే ధృక్పథం కావాలని డాక్టర్ ధర్మరాజులు చెప్పారు.

కూడాన్ జి 12 ఎ బోర్డు మాదిరి నాగార్జునసాగర్ ప్రాంతానికి ప్రత్తి బోర్డు నిర్వాటు కావాలన్నారు.

ప్రత్తిపైరు మొరుగుదలకు సభ్యుల సముచిత సలహాలు యిచ్చారు.

తూర్పు గోదావరి, కరీంనగర్, ఎర్రమ గోదావరి వగైరా జిల్లాలలో (పత్తి సంటన పెంపొందించాలన్నారు.

బాలల అభివృద్ధికి శాయశక్తి కృషి

బాలానంద వార్షికోత్సవం రాధానరసింగరావు ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 21: బాలల సర్వతోముఖ వృద్ధికి ప్రతివారు తమ శాయశక్తులా కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి సర్దిమణి శ్రీమతి రాధానరసింగరావు నిన్న పాయంత్రం ఇక్కడ రవీంద్రభారతిలో జరిగిన బాలానంద సంఘం 14వ వార్షికోత్సవ సభలో ఉద్బోధించారు.

బాలల అభ్యున్నతికి రేడియో అన్నయ్య, రేడియో అక్కయ్యగా పేరుగాంచిన శ్రీ న్యాయపతి రాఘవరావు, శ్రీమతి న్యాయపతి కామేశ్వరి చెప్తున్న సేవలను శ్రీమతి రాధ అభినందించారు.

బాలానంద సంఘం అధ్యక్షురాలు శ్రీమతి కామేశ్వరి బాలానంద సంఘం కార్యకలాపాలను, యీ సంఘం నిర్మించుకున్న ఆర్థికమైన యిబ్బందులను వివరిస్తూ, ఈ సంఘం చేస్తున్న కృషిని గుర్తించి ప్రజలు, ప్రభుత్వం తగు విధంగా తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు బాలానంద సంఘం కార్యదర్శి శ్రీ రామారావు వార్షిక నివేదికను చదువుతూ గత సంవత్సరం ఆగస్టులో 24 వేల రూపాయల ఖర్చుతో బాలానందం భవనాన్ని నిర్మించడం జరిగిందని, అందులో ఇంకా పనులు, విద్యుద్దీపాలు నిర్వాటుచెయ్యాలని, ఎవరయినా దాతలు ఉదారప్రదాయంతో విరాళాలు యిస్తే ఆ కొరతలన్నీ తీరుతుందని చెప్పారు.

ఆ తర్వాత శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి రచించిన వీరు చల్లని ముంగిట్లో అనే రంగోలి పూజా నృత్యాన్ని, డాక్టర్ పి. నారాయణరెడ్డి రచించిన వెన్నెలవాడ అనే నృత్య నాటికను, శ్రీ న్యాయపతి రాఘవరావు రచించిన కుందేలు—తాబేలు గేయ నాటికను, నాటి బాలానందంవారి పరివర్తన, బాలల రాజ్యం నాటకాలను బాలానందం బాల బాలికలు ముద్దులొలికించే నేపథ్యగానంతోను, ఉత్సాహంతోను చక్కగా ప్రదర్శించి సభకు హాజరయిన వారిని ముగ్ధులను చేశారు.

శ్రీమతి రాధ బాల నటులకు బహుమతి ప్రదానం చేశారు. అంతకుముందు శ్రీమతి కె. సుభద్ర అతిథులకు స్వాగతం చెప్పారు. కుమారి బి. ఉషారాణి వందన సమర్పణచేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనముల శాఖ

వేలము నోటీసు

రాజమండ్రి రహదారుల మరియు భవనములు డివిజనులో యీ క్రింద సూచించబడిన రేవుల పన్ను వసూలు చేయుటకు ఒక సంవత్సరమునకు అనగా 1—4—1971 లగాయితు 31—3—1972 వరకు అయితే తేదీల చివరయం 11.00 గంటలకు ఆయాఅధికారులచేగాని, వారి అనుమతి పొందిన మరియొక అధికారిచేగాని ఆయా స్థలములలో బహిరంగ వేలము వేయబడును. సదరు వేలము తాలూకు పూర్తి షరతులు నిబంధనలు ఆఫీసు పనిదినాలు కాలములో రాజమండ్రి రహదారుల భవనములు ఎగ్జిక్యూటివ్ యింజనీయరు వారి కార్యాలయములుండి పొందవచ్చును. పాట కాలమున కట్టవలసిన ధరావతు సొమ్ము రెవెన్యూ డిపాజిట్ అనే ఖాతా క్రింద రూపాయి గవర్నమెంటు ట్రెజరీలోగాని స్టేటు బ్యాంకులోగాని కట్టి, చలాను కూత్రము మోతుబరి సర్టిఫికెట్‌తో వేలము వేయు కాలమున దళాలు వేసి పాటలో పాల్గొనవలయును. యీ క్రింద సూచించిన మోతుబరి సర్టిఫికెట్టు మాత్రమే అంగీకరింపబడును. నగదు ఏ రూపములోను అంగీకరింపబడదు.

రేవు పేరు.	మోతుబరి సొమ్ము	వేలము తేదీ	కట్టవలసిన ధరావతు	ప్రభుత్వము వారి పాట ప్రారంభము	వేలము వేయు స్థలము, అధికారి
	రు.		రు.	రు.	
1. రాజమండ్రి, బొబ్బర్లంక స్టీమురేవు	300000	4.2.1971	18000	180000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రాజమండ్రి ఆఫీసులో.
2. దేవీపట్నము	1,500	4.2.1971	100	1,500	అసిస్టెంటు ఇంజనీరు/R&B రంప చోడవరము వారి ఆఫీసులో రంప చోడవరము

4—1—71
రాజమండ్రి—1

(సం) యం. సోమేశ్వరరావు,
ఎగ్జిక్యూటివ్ యింజనీరు [ఆర్ అండ్ బి.]

మైసూరు ప్రభుత్వము

బళ్ళారి ఫారెస్టు డివిజన్ బళ్ళారి, మైసూరు స్టేట్

బ్రీఫ్ సేల్ నోటిఫికేషన్

No. A2—[illegible]—2885/SDL/64—65 తేది 17—12—1970

బళ్ళారి సివిల్ జడ్జి కోర్టు కు సంబంధించిన OS 28/68, OS 36/66 [OS 21/69 మరియు OS 19/67 నకు సంబంధించిన చందనపు కలప వేలములు.

బళ్ళారి సివిల్ జడ్జి కోర్టు ఫైలునకు చెందిన ఒఎస్ 28/68—ఒఎస్ 36/66 [ఒ. ఎస్21/69 మరియు ఒ ఎస్ 19/67 దావా తాలూకు చందనం కలప కోర్టువారి ఉత్తర్వుల (పకారం మరల విక్రయింపబడుననియు, యీ విక్రయమునందు సదరు కలప యీ క్రింద వివరించిన (పకారం బహిరంగ వేలము నందు గ్రూపులువారిగా తేదీ 6 ఫిబ్రవరి 1971 [6—2—1971] నాడు ఉ. 11 గంటలకు బళ్ళారి కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ హరి ఆఫీసు ఆవరణమునందు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు, బళ్ళారివారిచేగాని లేక వారిచే తగిన అధికారం పొందిన మరియొక యితర ఆఫీసరుచేగాని యీ క్రింద వివరించిన షరతులకు లోబడి, విక్రయింపబడును. బళ్ళారి టవును గుంతకల్లు రైల్వే జంక్షన్‌కు 30 మైళ్ల దూరంలో సౌత్ సెంట్రల్ రైల్వేమీద వున్నది. ఈ సట్టలమునకు రైలు మరియు రోడ్డు ద్వారా రాకపోకలు చేయుటకు అనేక వసతులు గలవు. ఇది మద్రాస్— బొంబాయి [టంక్] హైవేస్ [రోడ్డుమీద గలదు. మరియు సౌత్ సెంట్రల్ రైల్వే గుంతకల్లు— హుబ్లీ లైను మీద వున్నది.

గ్రూప్ నెం.	కేసు నెంబరు	చందనం కలప వివరములు	పరిమాణం
1	2	3	4
1.	ఒఎస్ 28/68 [మెర్స్ కార్తికేశ్వర (ప్రేడింగ్ కంపెనీ.,	అ. 505 (పెస్డ్ చందనం కలప చిన్నముక్కలు [బి. 72 (పెస్డ్ చందనం కలప ముక్కలు	2.55 టన్నులు
2.	—డిటో—	7 బస్తాల తుక్కు	0.49 టన్నులు
3.	ఒఎస్ 36.66 ఒఎస్21/69] పోగాజీపి(శ్రీమల్ ఒఎస్ 36.66] మెర్స్ లక్ష్మి (ప్రేడింగ్ కంపెనీ ఒఎస్ 21 69	76 వేర్లు	
		1917 చిన్న ముక్కలు	13.38 టన్నులు
4.	—డిటో—	110 బస్తాల తుక్కు	7.75 టన్నులు
5	ఎస్ 19/67 (ప్రభాకర్ (ప్రేడింగ్ కంపెనీ, పురస్ఫ్ వి. ఎం. జి. (ప్రేడింగ్ కంపెనీ	713 చందనం కలప వేర్లు, చిన్న ముక్కలు	8.128 టన్నులు
6.	—డిటో—	అయిల్‌తుక్కు	2.615 టన్నులు
		మిల్వ తుక్కు	0.772 టన్నులు
		బసోలా తుక్కు	0.585 టన్నులు

2. వేలము పెట్టబడు పై కలప మొత్తం పరిమాణం సుమారుగా తెలుపబడినది. అమ్మకం ఖాయపరుపబడినప్పుడు, పాటదారునకు పై కలప తూకంవేసి, తూకం (పకారమే స్వాధీనం చేయబడును.

3. పైన తెలుపబడిన షెడ్యూలులో వివరించినట్లు చందనం కలప తరగతివారిగా విభజింపబడును. పాటలో పాల్గొనదలచినవారు పాటకు పెట్టబడి పై షెడ్యూలులో తెలిపిన చందనం కలపను క్రింద తెలిపిన తేదీలు, వేళలలో ముందుగా అనిభి చేసికొనవచ్చును. డిపార్టుమెంటువారు చేయు తరగతి విభజనయే ఖాయమైనది. పాటదార్లు అందుకు బద్ధులై యుండవలెను.

పాట తేదీలు: 4—2—1971 నుండి 5—2—1971 వరకు
(ప్రతిదినము మధ్యాహ్నము 2 గంటల నుండి 5 గంటల వరకు.

4. పాటలో పాల్గొనుటకు ముందు (ప్రతిపాటదారు ఎర్నెస్టు డిపాజిటు సొమ్ము క్రింద రు. 5000/— రొక్కముగా డిపాజిటు చేయవలెను. మరియు సాల్వెన్సీ సర్టిఫికేటును కూడా దాఖలు చేయవలెను. ఈ సాల్వెన్సీ సర్టిఫికేటు పాటదారు నివసించు (ప్రాంతం తహసీల్‌దార నుండిగాని లేక యే ఆస్తిని చూపుతూ సాల్వెన్సీ సర్టిఫికేటు పొందబడినయెడల ఆ ఆస్తిగల (ప్రాంతపు తహసీల్‌దారు నుండి పొందవలెను. లేదా ట్రెజరీ బ్యాంకు నుండి, కొనుగోలుదారుగా తన బాధ్యతలను పూర్తిగా నిర్వహించగల గ్యారంటీలో సాల్వెన్సీ సర్టిఫికేటు పొందవలెను. ఇది, పాటకాలమునకు మూడు నెల కాలవ్యవధికి ముందుగా జారీచేసినదై యుండరాదు అట్టి సర్టిఫికేటు దాఖలుచేయని పాటదారు వేలం జరుపు ఆఫీసరువద్ద పాటకు పెట్టిన లాటు యొక్క యెడ్వాన్సు విలువలో సగము మొత్తమును సందలకు సరిచేసి] డిపాజిటు చేయవలెను. పాటదారు తన సాల్వెన్సీ మొత్తమునకు మించని మొత్తమువరకు పాటలో పాల్గొనవిమ్మబడగలరు. పాట మొత్తము సాల్వెన్సీ సర్టిఫికేటు మొత్తమునకు మించిపోవు పక్షమున అందువలన యేర్పడు అదన మొత్తమును రొఖముగా చెల్లించి, పాటలో పాల్గొనవలెను.

5. సాల్వెన్సీ సర్టిఫికేటు లేక బ్యాంక్ హామీ నాలుగవ పారాగ్రాఫ్‌నందు తెలిపిన మేరకు పొందియున్న పాటదారు, తన పాట అమోదింపబడినట్లు ఉత్తర్వులు లభించిన 15 దినములలోగా తన ఎర్నెస్టు డిపాజిటు పోను మిగత మొత్తమును, మరియు 3% వంతున పాట పూర్తి మొత్తమునకు అమ్మకపు పన్ను చేర్చి, చెల్లించవలెను. బ్యాంకు గ్యారంటీగాని, సాల్వెన్సీ సర్టిఫికేటుగాని లేని పాటదార్లు పాట పూర్తి అయిన వెంటనే పాట మొత్తములో 50%ను, అంతర్గతపడ అమ్మకపు పన్నుతో సహా, చెల్లించి పాటఆమోదింపబడినట్లు ఉత్తర్వులు అందిన 15 దినములలోగా మిగిలిన మొత్తమును చెల్లించవలెను. ఈ చెల్లింపు మొత్తమునకు, ఎర్నెస్టు డిపాజిటు మొత్తమును, మరియు సాల్వెన్సీ కొలుకుచెల్లించిన అధనమొత్తమును చేరుకొనవచ్చును. పైన వివరించిన (ప్రకారముగా పాటదారు డబ్బు చెల్లించకపోయిన యెడల ఆ పాటదారు లోగడ చెల్లించిన మొత్తమును (ప్రభుత్వము భుక్త పరచుకొని, పాటదారు బాధ్యతపై పాటలు నడిపిన అధికారి మరల పాటలు నడుపుటకు సర్వాధికారము కలిగి యున్నారు. ఇట్లు అమ్ముటలో నష్టము వచ్చిన పాటదారు భరింపవలెను. కానీ లాభము వచ్చిన యెడల అందులో అతనికి యెట్టి హక్కులు వుండవు.

6. పూర్తి వివరములకు బళ్ళారి డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరుతో సంప్రదింపవచ్చును లేదా వ్రాసి తెలిసికొనవచ్చును.

బి. కె. జగదీశచంద్ర
డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు, బళ్ళారి.





Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3
Editor: S. Sambha Prasad. Phone: Vijayawada 5667 & 5226

ఆదివారపు

శనివారం, జనవరి 23

హైదరాబాద్-ఎ
(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 పి. మనోరమ: వయోలిన్ 7.15 కె. జి. మిండే 7.45 సంకీర్తనం 8.30 విజయవాడవలె

మ. 12.00 ఉపాధ్యాయులకు 12.25 స్వరవల్లరి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 పి. మనోరమ: వయోలిన్ 1.40 చిత్ర సీమ 2.00 మీరు కోరిన పాటలు 2.30 బాలానందం

సా. 5.30 జానపదగేయాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.15 వ్యవసాయం 7.30 గీతమాలిక 7.45 వార్తా వాహిని 8.00 లలితసంగీతం 9.15 నాటిక 9.30 అ. భా. సం. కార్యక్రమము 11.05 జనగణమన.

హైదరాబాద్-బి
(217.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీత్ 6.45 ప్రాదేశిక సంకీర్త్ 7.15 సర్వ 7.45 కర్ణాటక సంగీతం 8.00 చిత్రసీమ 8.30 పాశ్చాత్యసంగీతం

మ. 2.00 చిత్రపట్‌సే 2.20 సుగం సంగీత్ 2.30 ఫ్రాస్ట్రీయసంగీత్

సా. 5.30 చిత్రపట్‌సే 6.45 జానపద గేయాలు 7.00 కర్ణాటక సంగీతం 7.30 కావ్యపరిచయం 7.45 చిత్రపట్‌సే 8.15 కె. జి. మిండే 9.00 చిత్రపట్‌సే 10.30 జనగణమన.

విజయవాడ
(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 నూక్తి ముక్తావళి 7.15 సంగీత జిజ్ఞాస 7.30 పాలపిట్ట 8.30 ఎమ్. నరసింగరావు: వీణ

మ. 11.45 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 హైదరాబాద్ వలె 1.40 పిడిపంబులు 2.01 వీణ

సా. 5.30 హైదరాబాద్‌వలె 5.55 స్థానిక (ప్రకటనలు 6.15 సంప్రదాయసంగీతం 6.30 కల్పలత 7.15 సంటిసీములు 7.45 యువభారతి 9.15 తారుమారు - నాటిక 9.30 అ. భా. సంగీత కార్యక్రమము 11.05 జనగణమన.

మద్రాసు-ఎ
(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.30 కె. కృష్ణవేణు 6.45 సంగీతాముృతం 7.30 టి. రుక్మిణి: వయోలిన్ 8.45 చిత్రగానం 9.15 వాద్యసంగీతం 9.30 ఆర్. లీలావతి 10.00 జి. కమల: గోటువాయిద్యం 10.30 మధుర గీతం

సా. 11.30 ఉపాధ్యాయులకు 12.00 టి. కె. రామస్వామి 1.00 ఆర్. లీలామణి 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి

సా. 3.30 పిల్లలకు 5.00 జి. కమల: గోటువాద్యం 6.15 కార్యక్రమ వివరణ 6.45 చిత్రగానం 8.00 సంక్షిప్త శబ్ద చిత్రం 9.30 అ. భా. సంగీత కార్యక్రమము 11.00 జనగణమన.

(సం. వి.)

ఉథాంట్ వారసుని ఎన్నిక సమస్య

సింగపూర్ ప్రధాని, సింహళ రాయబారి, పాక్ రాయబారుల పేర్ల ప్రస్తావన

ఐక్యరాజ్యసమితి, జనవరి 21 : ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శిగా ఉథాంట్ వారసుడు పుంలాక అసియా దేశస్థుడే అవుతారా ?

ఐక్యరాజ్యసమితి సమస్యపరి సదివి అయిన ప్రధాన కార్యదర్శి పదవికి అభ్యర్థులు కాగల వారికోసం అన్వేషణ ప్రారంభమైంది. ఈపారి వంతు ఆఫ్రికన్దది కేదా లాటిన్ అమెరికన్దది అన్నమాట ఆ నోటా ఆ నోటా వినవస్తున్నది.

అయితే ప్రాంతీయ దృష్టితో ఎన్నికలరీతి సంప్రదాయ మేదీలేదు. ఈ అభ్యర్థిత్వ పాటలో ఆసియున్నను మినహాయించడం జరగలేదు. తాము మరొకసారి ప్రధాన కార్యదర్శి కాలేమని గత సోమవారంనాడు ప్రకటించిన నిర్ణయానికి ఉథాంట్ కట్టుబడివుంటే, ఆకురాలే కాలంలో జరిగే సమితి సర్వ ప్రతినిధి సభ కాలంలో ఈ ఎన్నిక జరుగుతుంది.

ఆసియున్నలో సింహళ రాయబారి శ్రీమోనాల్డ్ ఫీర్స్ అమరసింగే గట్టి పోటీదారుగా పరిగణింపబడుతున్నారు. ఆయనతో బాటు సింగపూర్ ప్రధాని లీక్వాన్‌యూ, పాకిస్తాన్ రాయబారి ఆగాషాహి పేర్లు వినవస్తున్నాయి. అయితే సింగపూర్ ప్రధాని లీ తాను అభ్యర్థి కాలేనని దాదాపు స్పష్టంగా ప్రకటించారు.

సమితి ప్రధాన కార్యదర్శి పదవి;; "భూత జ్ఞతకు నోచుకోని, నిస్సులమైన, శూన్యతనుపదగిగా తాము పరిగణిస్తున్నట్లు ఆయన మూడు ఒకవారంలోజల క్రితం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

సముద్ర గర్భాల అంతర్జాతీయీకరణకు, చట్ట సంబంధమైన సూత్రాలపై సంవత్సరాల తరబడి సాగుతున్న జనీవా అనంతరం గడచిన డిసెంబర్‌లో సింహళ రాయబారి తుది రాజీ సాధించడంతో ఆయన అవకాశాలు బాగా పెరిగాయి.

సమితి సర్వ ప్రతినిధి సభ ఈ రాజీ సూత్రాన్ని విశేషమైన మెజారిటీతో ఆమోదించింది.

:o:

మధ్య ఈశాన్య బొంబాయి స్థానాలు

కొత్తకాంగ్రెసు అభ్యర్థులు ఖరారు

బొంబాయి, జనవరి 21 : కర్నుఅయిన లోక్‌సభ సభ్యుడు శ్రీ ఆర్. డి. భండారే, కార్మిక నాయకుడు శ్రీ రాజ కులకర్ణి, మధ్య బొంబాయి, తూర్పు బొంబాయి నియోజకవర్గాల నుంచి తన అభ్యర్థులుగా పోటీచేయనున్నట్లు బి. ఫి. సి. సి. (కొత్త) పేర్కొన్నది.

బి. ఫి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎస్. నాంజోషి ఈ అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తూ, నగరంలోని మిగతా మూడు స్థానాలకు పోటీ చేసే కొత్త కాంగ్రెసు అభ్యర్థుల పేర్లను ప్రధానమంత్రి ఆమోదం పొంది ప్రకటించడం జరుగుతుందన్నారు.

శ్రీమతి గాంధీతో శ్రీ నాంజోషి, ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ మొన్న రాత్రి, నిన్న ఉదయం చర్చలు జరిపారు.

బొంబాయి నుంచి లోక్‌సభ స్థానాలు

మరో రెండుకొత్తకాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

బొంబాయి, జనవరి 21: మధ్య దక్షిణ బొంబాయి, దక్షిణ బొంబాయి స్థానాల నుంచి శ్రీ సదాశివ్ అబ్దుల్ రజాక్ డా: ఎస్. ఎస్. కైలాస్ కొత్తకాంగ్రెసు అభ్యర్థులుగా పోటీ చేస్తారని నిన్నరాత్రి పార్టీ ప్రకటించబడింది.

వీరిరువురును అభ్యర్థులుగా నిల్పాలన్న నిర్ణయాన్ని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ఆమోదించారని బి. ఫి. సి. సి. (కొత్త) అధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. నాంజోషి చెప్పారు.

ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలలో ఎన్నికల పర్యటన జరుపుతున్న శ్రీమతి గాంధి నిన్నరాత్రి మద్రాసు నుంచి తమ ఆమోదాన్ని ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌కు బి. ఫి. సి. సి. అధ్యక్షునికు తెలియ జేశారు.

మధ్య బొంబాయి, తూర్పు బొంబాయి స్థానాలకు శ్రీ ఆర్. డి. భండారే, శ్రీ రాజ కులకర్ణి లను అభ్యర్థులుగా కొత్తకాంగ్రెసు ఇదివరకే నిర్ణయించింది.

వాయువ్య బొంబాయి స్థానానికి రెండు రోజులలో పార్టీ అభ్యర్థి నిర్ణయం జరుగుతుందని శ్రీ నాంజోషి చెప్పారు.



భోపాలిలో పాల శీతల కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ఈ నెల 14వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ఈ చిత్రంలో పల్గొండ జిల్లా కలెక్టరును, ఇతర అధికారులను చూడవచ్చు.

రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో విజయంపై 'ఫ్రంట్' విశ్వాసం

4 పార్టీల ప్రజాస్వామిక "ఫ్రంట్" సీట్ల సర్దుబాటు సంప్రదింపులు కొనసాగింపు

న్యూఢిల్లీ, జనవరి 21: లోక్‌సభకు జరుగబోవు ఎన్నికలలో కొత్త కాంగ్రెసును వోడించాలన్న ధ్యేయంతో నాలుగు పార్టీలు కలసి ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్య పక్షాల ఫ్రంట్ వారు రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో తమకు విజయం తథ్యమని భావిస్తున్నారు.

అయా రాష్ట్రాలలో తమ పార్టీల మధ్య సీట్ల సర్దుబాట్లకు తుది రూపం ఇచ్చి అభ్యర్థులను ప్రకటించేటందుకు యీ నాలుగు పార్టీల నాయకులు యిక్కడ సమావేశమై చర్చలు కొనసాగిస్తున్నారు. ఈ సంప్రదింపులు మరో రెండు మూడు రోజులు కొనసాగే అవకాశాలున్నాయి. కొన్ని సందర్భాలలో చిక్కులు తలయెత్తుతూ వున్నా యీ సర్దుబాట్ల విషయంలో సజావుగా చర్చలు సాగుతున్నట్లు వెల్లడవుతున్నది.

స్వతంత్ర పార్టీకి రెండు రాష్ట్రాల విషయం యింత ఉత్సాహంగా పుండటానికి కారణం ఫ్రంట్‌వర్గాలవారే వివరిస్తూ, అక్కడి మొత్తం అన్ని నియోజక వర్గాలకు సంబంధించి తమ తమ పార్టీల మధ్య పూర్తిగా సంతృప్తికరమైన ఒప్పందం జరిగింది అన్నారు. అందువల్ల కాంగ్రెసు వ్యతిరేక ఓట్లు చీలి వమ్ము అయిపోయే ప్రసక్తి లేదు. మరొక కారణం రాజులు, మాజీ పాలకులు యీ సారి ఫ్రంట్‌కు మద్దతు యిస్తున్నారు.

రాజస్థాన్‌లో ప్రఖ్యాతి గాంచిన రాచ కుటుంబాలు ఐదు వున్నాయి. వీటిలో జోధ్‌పూర్ రాజమాత, బికనీర్ రాజా కర్ణీసింగ్ ఇండిపెండెంట్‌లుగా పోటీ చేస్తారు. ఫ్రంట్ వీరికి మద్దతు యిస్తుంది.

జైపూరు మహారాణి గాయత్రీదేవి స్వతంత్ర పార్టీ టిక్కెట్ పై పోటీ చేస్తారు. ఉదయ్‌పూర్ మహారాజా ఫ్రంట్‌కు మద్దతు ప్రకటించారు.

ఇక భరత్‌పూర్ మహారాజా బి. కె. డి. అభ్యర్థిగా పోటీ చేస్తూ వున్నారే ఫ్రంట్ అతని పై పోటీ చేయరాదు అని నిర్ణయించుకున్నది. అదే విధంగా గంగానగర్‌లో కూడా బి. కె. డి. పై ఫ్రంట్ పోటీ పెట్టదలచ లేదు. కారణం ఓట్లు చీలి కొత్త కాంగ్రెసుకు నడే ప్రయోజనం పుండబట్టే. అయితే బి. కె. డి. ఫ్రంట్ అభ్యర్థుల జాబితాలో ఎనుమంటన సైతం అవలంబిస్తుంటే ప్రధాన యిందిరా నమ్మకంగానే నిర్ధారణగా నిర్ణయాలు తీసుకోవు. రాజస్థాన్‌లో 23 స్థానాలకుగాను ఇంచుమించు సర్దుబాట్లలోను 19 స్థానాలకు సర్దుబాట్లు పూర్తి అయినాయి. వీటిలో జనసంఘానికి 6, స్వతంత్ర పార్టీకి 6, ఎస్. ఎస్. పి. కి 3, నాలుగు యిండిపెండెంట్‌లు పోగా వ్యవస్థా కాంగ్రెసుకు యింకా ఒక్క సీటు కూడా లభించలేదు. మిగతా నాలుగు స్థానాలలో సంస్థా కాంగ్రెసు అజ్మీర్, ధౌసా స్థానాలు కోరుతున్నది కాని జనసంఘం అజ్మీర్ కావాలని పట్టుబడుతున్నది.

37 మధ్యప్రదేశ్ లోక్‌సభ స్థానాలకు 35 స్థానాలకు సంబంధించి సర్దుబాట్లు యించుమించు జరిగాయి. వీటిలో 25 జనసంఘం తీసుకున్నది. మూడు మాత్రం సంస్థా కాంగ్రెసుకు, ఎస్. ఎస్. పి. కి నాలుగు స్థానాలు లభ్యం కాగలవని రూఢిగా తేలుస్తోంది. తతిమ్మా స్థానాలలో ఫ్రంట్ పార్టీ లలో ఒకపార్టీ విభాగంలో గాని, లేదా యిండిపెండెంట్‌లుగా గాని పోటీ చేసే వారికి మద్దతు చేయబడతాయి.

మధ్యప్రదేశ్‌లో రాజుల కుటుంబాలకు చెందిన భానుప్రకాశ్‌సింగ్, మాధవరావు సిందియా గ్వాలియర్ రాజమాత కుమారుడు మొదలైనవారున్నారు. రేవా మహారాజా కూడా కొత్త కాంగ్రెసుకు మద్దతు యివ్వనున్నారు అని ప్రకటించారు. ఈ రాష్ట్రంలో జనసంఘం బలం గ్వాలియర్ రాజమాత అను యాయులు యీ పార్టీలో చేరినందువల్ల యితోధికమైనదిగా భావిస్తున్నారు. హెచ్. వి. కామత్‌ను హైదరాబాద్‌నుంచి యిండిపెండెంట్‌గా పోటీ చేయమని ఫ్రంట్ కోరుతున్నది.

ఒరిస్సా లోక్‌సభ సీటు

స్వతంత్ర పార్టీకి 11, ఫ్రంట్ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 21 : ఒరిస్సాలోని 17 లోక్‌సభ స్థానాలలోను స్వతంత్రపార్టీకి 11 ఇవ్వడానికి నాలుగు ప్రజాస్వామ్య పార్టీల ఫ్రంట్ బేరు సమ్మతించింది. మిగిలిన ఆరు స్థానాలు సంస్థా కాంగ్రెసు, జనసంఘం, ఎస్. ఎస్. పి. లు పంచుకుంటాయి.

మూడు స్థానాలపై ఫ్రంట్ సమన్వయ సంఘం అంగీకారానికి రాలేకపోయింది. వీటిని నాలుగు పార్టీల రాష్ట్ర నాయకులకు వదలి పెట్టారు.

రద్దయిన లోక్‌సభలో స్వతంత్రపార్టీకి 9, సంస్థా కాంగ్రెసుకు 2, ఎస్. ఎస్. పి. కి 1, ఉన్నాయి. జనసంఘానికి ఏమీ లేదు.

కోటికి ఎస్. ఎం. జోషి నిరాకరణ

బొంబాయి : శ్రీ ఎస్. ఎం. జోషి తిరిగి పోటీ చేయడానికి నిరాకరించినందున ఆయనకు బదులు పూనా పట్టణం నియోజకవర్గానికి మునిసిపల్ కార్పొరేషన్ సభ్యుడు శ్రీ భాయ్ వైద్యను ఎస్. ఎస్. పి. అభ్యర్థిగా నిర్ణయించింది.

ఈ పార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే పత్రికలవారితో మాట్లాడుతూ రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు మహారాష్ట్రలో పది చోట్లను సిపార్సు చేయడానికి నిశ్చయించిందన్నారు. వీరిలో దక్షిణ బొంబాయి నియోజకవర్గానికి జార్జి ఫెర్నాండెజ్ పేరు కూడా ఉంది.

సంస్థా కాంగ్రెసు, జనసంఘం కావాలన్న నాలుగు బొంబాయేతర స్థానాలకుకూడా ఎస్. సి. పి. అభ్యర్థులను నిశ్చయించింది. వీటిపై ప్రజాస్వామ్య పార్టీల ఫ్రంట్ సమన్వయ సంఘం నిర్ణయం తీసుకుంటుంది.

:o:

రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల సమావేశం

ఈ 21 న ఢిల్లీలో ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 12: రాబోవు ఎన్నికల సందర్భంగా ఉత్పన్నమయ్యే శాంతి భద్రతల సమస్యను సూర్చి చర్చించేందుకు కేంద్రహోంశాఖ జనవరి 27 వ తేదీన ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేసింది.

ఎన్నికలు సాఫీగా జరిగి పోయేందుకు చేయవలసిన ఏర్పాట్లను సూర్చి సమావేశం చర్చిస్తుంది.

ఎన్నికల ప్రధానాధికారి ప్రతినిధి కూడా ఈ సమావేశానికి హాజరవుతారు.

అంధ్రప్రదేశ్ ఎస్టేట్‌లు సవరణ చట్టం

హైదరాబాద్, జనవరి 21 : 1971 జనవరి 16 వ తేదీ ఆంధ్రప్రదేశ్ అసాధారణ గజెట్‌లో ప్రచురించిన ఆంధ్రప్రదేశ్(ఆంధ్ర ప్రాంతం) ఎస్టేటులు (రద్దు, రైతులుగా మార్పు) సెం. 3, 1971 సవరణ చట్టం 1970 అక్రమ ఆక్రమణను స్వీకరించి ఉంటుంది. రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతంలో తమిళ నోటిఫై అయిన ఎస్టేటులలో భూస్వాములకు ఉద్దేశించబడిన చెల్లింపుల తొలగింపునకు చట్టం సేంక్షన్ అవుతున్నది.

కొత్త రాజ్యాంగ రచన చేసి హక్కుపార్లమెంట్‌కు ఉండాలి

ఫార్వర్డ్‌బ్లాక్ ఎన్నికల ప్రణాళికలో విజ్ఞప్తి

నాగపూరు, జనవరి 21 : ప్రజల రాజకీయ, ఆర్థిక సాంఘికజీవితంలో తగుమార్పులు వచ్చేటందుకుగాను మనుగడకైన మార్పులతో కొత్త రాజ్యాంగాన్ని రచించేటందుకు లోక్ సభకు అధికారం యివ్వాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కోరింది.

పార్టీ ఎన్నికల ప్రణాళికకు కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిన్న పాయంత్రం ఆమోదించింది.

దేశంలో ప్రగతిదాయకమైన వాతావరణాన్ని ఏకం కావటానికి అవసరం ఏర్పడింది అని యీ ఎన్నికల ప్రణాళిక ఉద్ఘాటించింది.

కొత్త కాంగ్రెసు పెట్టబడిదారీ వర్గ ముఖమైన విధానాలను, కొత్తకాంగ్రెసు మంచి అధికారాన్ని హస్తగతం చేసుకోవాలను కుంటున్న ఐక్య సంఘటన ఎత్తుగడలను, సి.పి.ఎం. విచ్ఛిన్నకర ధోరణులను ఎదుర్కొనే సమయం ఆసన్నమైనదని యీ పార్టీ ప్రణాళిక ఉద్ఘాటించింది.

ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రస్తుత ఆర్థిక విధానాన్ని మార్చాలని, కొత్త ఆర్థిక విధానాన్ని అవలంబించాలని, దేశంలో ముఖ్యమైన పరిశ్రమలన్నింటిని జాతీయం చేయాలి అని యీ ప్రణాళిక కోరింది.

సమన్వయం చేసిన వేతనాలు యివ్వాలని కూడా ఫార్వర్డ్ బ్లాక్ యీ ఎన్నికల ప్రణాళికలో విజ్ఞప్తి చేసింది.

మైసూరులో నేత పరిశ్రమకు తోడ్పాటు

ముఖ్యమంత్రి వెల్లడి

మైసూర్, జనవరి 21 : మైసూరులో చేనేత పరిశ్రమకు తోడ్పడడానికి రెండుకోట్ల రూపాయలు బుణం ఇవ్వడానికి రిజర్వు బ్యాంకు అంగీకరించిందని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ నేడిక్కడ చెప్పారు.

మైసూరు రాష్ట్ర చేనేత సంఘాల సమావేశానికి ఆయన ప్రారంభోత్సవం జరిపారు. ఆ మొత్తానికి రిజర్వు బ్యాంకుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఉంటుందని అన్నారు.

పెట్టుబడిని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత చేనేత వారిపైన ఉన్నదన్నారు. మహారాష్ట్ర మంత్రి శ్రీ పి. ఎం. నాగగౌడ అధ్యక్షత వహించారు.



ఎక్సైడ్ నాణ్యత సాటిలేనిది

చెన్నై, మైసూరు, ఆంధ్రప్రదేశ్, కేరళ మొదలైన ప్రాంతాలు

ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.,

కుర్లా - కోయంబత్తూరు - బెంగుళూరు - సికింద్రాబాద్ - ఎర్నాకులం.

EIAC-1 (GECM) TEL

కేరళ

కౌండల్‌వుడ్ సోప్

మిమ్ములను ప్రేమతో ఆహ్వానించుచున్నది

కేరళ కౌండల్ వుడ్ సోపు మిమ్ములను, చూపరులకు యుక్త వయస్కులుగా నుంచుటయే గాక, అందముగ కనుపింపజేయును. దీనియందలి పరిశుద్ధమైన సుగంధపు నూనె మీ శరీరపు వన్నెను, సూర్యకాంతి తీక్షణత నుండి, వాతావరణము నుండి కాపాడును. దీనియందలి సుగంధపు వాసన గంటల తరబడి మిమ్ము పరవసింప జేయును.

ఈ మేలుకరమైన సోపును తయారుచేయువారు

కేరళ సోప్స్ & ఆయిల్స్ లిమిటెడ్

కాలికట్-5 (కేరళ ప్రభుత్వసంస్థ)

SISTA'S-KGO-1-TE

ఆంధ్ర ప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు :

M/S కుట్టి & కొ, 5-9-261, కింగ్‌కోఠి రోడ్, అబిడ్స్, హైదరాబాద్

M/S శ్రీపాద సదాశివరావు (బదర్స్), పి. బి. నెం. 10, జవహర్ రోడ్, కాకినాడ

లోక్‌సభకు 60 సానాలకు హిందూ మహాసభ పోటీ

న్యూఢిల్లీ, జనవరి 21 : పార్లమెంటు ఎన్నికలలో అఖిలభారత హిందూ మహాసభ 60 స్థానాలదాకా పోటీ చేయవచ్చునని పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు. నాలుగు పార్టీల ఫ్రంట్‌లో రాష్ట్రాల స్థాయి సర్దుబాట్లకు హిందూ మహాసభ కృషి చేస్తుంది. యు. పి. లో హిందూ మహాసభకు 3 స్థానాలు, మహారాష్ట్రలో రెండు స్థానాలు ఢిల్లీలో 3 స్థానాలకు యీ పార్టీకి కేటాయించబడినాయి.

అయితే ఒకటి రెండు స్థానాలలో హిందూ మహాసభ అభ్యర్థుల జననుహానికి వ్యతిరేకంగా పోటీ చేసే అవకాశాలున్నాయి అని పార్టీ ప్రతినిధి అన్నారు.

అఖండ భారత్‌ను పునర్వ్యవస్థీకరించే టందుకు కృషి చేసి తిరుగాడున్న వాగ్దానాన్ని పునరుద్ఘాటించుతూవున్న హిందూ మహాసభ ఎన్నికల ప్రణాళిక నిన్న విడుదల అయింది.

దేశంలోని అన్ని ఆస్తులను తొలగించాలనికిగాను రాజకీయాలను హైందవీకరణం చేయాలని, హిందూ రాజ్యంలో అందరికి సైనిక శిక్షణ యివ్వాలని ఎన్నికల ప్రణాళిక ఉద్ఘాటించింది.

తమ పార్టీ కేంద్రాన్ని యింకా బలంగా చేసి యూనిటరీ పద్ధతి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నదని ఆ ఎన్నికల ప్రణాళిక పేర్కొన్నది.

ఇంకా రాష్ట్రాలను ఏర్పాటు చేసి దేశాన్ని ముక్కలు చెయ్యటాన్ని హిందూ మహాసభ వ్యతిరేకించింది.

ముస్లింలీగును నిషేధించాలని యీ ప్రణాళిక కోరింది.

ప్రభుత్వం బదాబా లెక్కలు తీసుకునే టప్పుడు భవ్యుడ్జలను క్రైస్తవులను, నిక్కుబంధ కొండజాతులను హిందువులుగా పేర్కొనాలి. అవును జాతీయ జంతువుగా పేర్కొనాలి గోవధను నిషేధించాలి అని ప్రణాళిక పేర్కొన్నది.

విదేశాంగ విధానానికి సంబంధించినంత వరకు హిందువులున్న యితర దేశాలు—ఉదాహరణకు నేపాల్, భూటాన్, బర్మా, శ్రీలంక తాయిలాండ్, కంబోడియా, నియత్నాం, మారిషస్, ఫిజి జపాన్‌లతో స్నేహం చేయాలన్నది యీ పార్టీ విధానం.

ఇతర దేశాల అంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోడం పొంపాటు అని ఇజ్రాయేల్‌కు వ్యతిరేకంగా అరబ్‌దేశాలకు మద్దతు యివ్వటం తప్పు అని ఎన్నికల ప్రణాళిక ఏమన్నింది.

న్యాయ నిర్వహణాధికారాలు అధికారాలలో జోక్యం చేసుకోరాదని హిందూ మహాసభ అభిలషిస్తున్నది.

సెక్యులరిజానికి బదులు హిందూయిజాన్ని దేశమంతంగా పరిగణించాలి అని పార్టీ ఉద్ఘాటించింది.

కొత్త కాంగ్రెసు ఎన్నికల ప్రచారానికి తోడ్పాటులేదు

ప్రభుత్వ యంత్రాంగంపై ఆరోపణకు కేంద్ర సమాచారశాఖ అధికారి ఖండన

న్యూఢిల్లీ, జనవరి 21: ఎన్నికలలో కొత్త కాంగ్రెసు విజయావకాశాలను పెరుగుతున్నందుకు అధికార యంత్రాంగం వినియోగించబడుతున్నదని కొన్ని రాజకీయ పక్షాలు రాష్ట్రపతికి చేసిన విజ్ఞాపనలో కల ఆరోపణను కేంద్ర ప్రభుత్వం నిన్న ఖండించింది.

కేంద్ర ప్రభుత్వం తరపున రేడియో, సమాచార శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. సి. దత్ ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎస్. పి. సేన్ వర్మకు పంపిన ఒక పత్రంలో ఈ ఖండన ఉన్నది.

శ్రీ సేన్‌వర్మ ఇటీవల వ్రాసిన ఒక లేఖలో "ప్రజాస్వామిక రాజ్యాలు ఎన్నికల సమయంలో అనుసరించే సుస్థిరమైన ఒక ఆచారాన్ని" ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చారు. అధికారములో ఉన్న పార్టీ తరపున ఎన్నికల అవసరాల నిమిత్తం ఎట్టి పరిస్థితులలోనూ అధికార యంత్రాంగాన్ని వినియోగించరాదన్నదే ఈ దేశాలలో ఉన్న ఆచారమని ఆయన వివరించారు.

"ఈ ఆచారం పూర్తి సమర్థనీయమే. దీనిని అనుసరించేటట్లే ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఇదిముందుముందూ కృషి చేస్తుంది"ని సమాచార శాఖ కార్యదర్శి ఎన్నికల ప్రధానాధికారికి హామీ ఇచ్చారు.

ప్రధానమంత్రి ప్రసంగించేందుకు నిజాం భవన్‌లో సమాచారశాఖ పత్రికా విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేస్తున్నదని రాజకీయ పక్షాలు రాష్ట్రపతికి సమర్పించిన వినతిపత్రములో ఫిర్యాదు చేశాయి.

లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు ప్రకటించబడిన అనంతరం ఆకాశవాణి ఏర్పాటు చేసిన "స్పాట్‌లైట్" కార్యక్రమాలు కొత్తకాంగ్రెసు తరపున ప్రచారానికి వినియోగపడుతున్నాయని ఆ పార్టీలు ఆరోపించాయి.

పరిశ్రమల స్థాపనకు ఉదారంగా లైసెన్సులు ఇవ్వడం జరిగిందని, తత్ఫలితంగా కొత్త పారిశ్రామిక సంస్థలు ఏర్పడ్డాయనీ కూడా రాజకీయ పార్టీలు పేర్కొన్నాయి. ఎన్నికల పర్యటనకు ప్రధానమంత్రి బి. ఎ. ఎఫ్. విమానాలు వినియోగించుకుంటున్నందుకు కూడా ఆ పార్టీలు ఆక్షేపణ తెల్పాయి.

న్యూఢిల్లీ, జనవరి 21 : బాంజీనియా అధ్యక్షుడు జూలియస్ నైరేరే ఈ నెల 22 నుంచి 30 వరకూ భారత దేశంలో అధికార హోదాలో పర్యటిస్తారు. శుక్రవారం నాడు న్యూఢిల్లీ చేరుకొనగానే, శ్రీ నైరేరే రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకొంటారు.



హారల్డ్ కాంబ్ జానుజీ (బోహ్స్కి), (పథాన కార్యనిర్వహణాధికారి సి హెచ్. మెహతా (బొంబాయి) రాష్ట్రపతి చేనేత పరిశ్రమ శాఖమంత్రి శ్రీ అనంగాని భగవంతరావు వారి నివాస భవనంలో మొన్న 14వ తేదీన కలుసుకొని చేనేత పరిశ్రమకు కావలసిన రుణాలు రిజర్వు బ్యాంకు ఫ్యాక్టరీ మొదలైన వర్గాలు జరిపారు.

అఖిలభారత ఉత్పత్తికి ఆంధ్ర బ్యాంకు కృషి

పుష్కలమైన పంటలు పండుటకు మంచి విత్తనములు, ఎరువులు, క్రిమికీటక సంహారమునకు మందులు వాడాలి.

ఈ సదుపాయములకొరకు ఇప్పటికి దాదాపు 40,000ల రైతులు మా వద్ద ఆర్థిక సహాయం పొందియున్నారు. మీ అవసరాలను మీకు సమీపములోయున్న మా బ్రాంచి ఏజంటుతో చర్చించండి.

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు: సుల్తాన్ బజారు, హైదరాబాద్

కె. గోపాలరావు, ఛైర్మన్

యం. వి. సుబ్బారావు, జనరల్ మేనేజర్

FDSAB1437 TE

ఆంధ్ర ప్రదేశ్‌లో అధికమైన బ్రాంచీలుగల బ్యాంకు

నేడే కాకినాడలో

సా॥ 6 గంటల ఆటతో బ్రహ్మాండమైన్ ప్రారంభం ! (ఈరోజు ఒక ఆట మాత్రమే)

గ్రేట్ ఓరియంటల్ సర్కస్



మున్సిపల్ హైస్కూలు గ్రౌండ్ వద్ద

అడవి జంతువుల సమూహములతో ఆసియాలోకెల్లా బ్రహ్మాండమైనది !

23—1—71 నుంచి రోజూ రెండు ఆటలు. సాయంత్రం 6—00, రాత్రి 9—15 గం. ఆదివారం మధ్యాహ్నం 2—45 గం.లకు మ్యాటినీ



కొన్ని ముఖ్య విశేషాలు

* ఎరీనాలో ఒకే సమయంలో 10 సింహాలు, పులులు.
* పీకటిలో క్రాస్ స్కైయింగ్ ప్రెఫిజ.
* హారిజాంటల్ 7 బార్‌పీట్సు.
* అంతర్జాతీయ పోటీలో మిస్టర్ యూనివర్స్ బిరుదు పొందిన శ్రీ మనోహర్ జక్‌చే వెయిట్ లిఫ్టింగ్, కండర ప్రదర్శన
* ప్రాచ్య సుందరీమణులచే గ్లేషు సైకిల్ ఫీట్స్.
* ఏనుకల్లేని వండర్ ప్లాస్టిక్ గరల్.
* చాలా ఎత్తు నుంచి ఊగే ఊయలపై తల బారెల్స్ చేసే గులాం మహమ్మద్ ఫీట్.
* తొలిసారిగా ఒక యువతి జీపు జంపు.
* ఏనుగు సైకిల్ ప్రత్యేకట వగైరా వగైరా.

పెద్దలకు ప్రవేశ రుసుము:—

స్పెషల్‌క్లాసు రు 4/- ఫస్టుక్లాసు: రు 3/-, 2వతరగతి: రు2/-గ్యాలరీ: రు 1/-

10 సం. లోపు పిల్లలకు:—

స్పెషల్‌క్లాసు రు2/- ఫస్టుక్లాసు రు 1-50, 2వతరగతి రు 1/- గ్యాలరీ0-60పై

స్పెషల్, ఫస్టు క్లాసులకు అన్ని రోజులలోను ఉదయం 8 నుండి 11-30 వరకు అడ్వాన్సు బుకింగ్.

అఖరు వారము —త్వరపడండి !

నేటినుండి 7వ వారం !

ఊర్వశి 70 యం. యం. ఎయిర్‌కండిషన్డ్

విజయవాడ

వెంకట్రాస్ గోల్డు

70 యం. యం.

టెక్నికలర్—స్టీరియోఫోనిక్ సౌండ్

— — — తదుపరి చిత్రం — — —

చార్లెస్ డికెన్సు ప్రఖ్యాత నవల ఆలివర్ ట్విస్ట్ ఆధారంగా తీసిన చిత్రం

"ఆలివర్"

70 యం. యం.

టెక్నికలర్ — స్టీరియోఫోనిక్ సౌండ్

అమ్మకమునకు

గృహ నిర్మాణములకు, ఫ్యాక్టరీలకు కావలసిన M. S. ROUNDS 6 mm నుండి 14 mm వరకు అన్ని సైజులలోను మా మిల్లులో తయారగుచున్నవి.

CHODAY APPAROW STEEL RE—ROLLING MILLS

Pitahpuram Road.

KAKINADA—3

Phone: Office: 90. Res: 285, 511



నాగభూషణం సమర్పించు

రవి ఆర్ట్ థియేటర్స్

ఒకే కుటుంబం

స్క్రీన్‌ప్లే దర్శకత్వం వి. భీమ్‌సింగ్

నిర్మాతలు పి. హెచ్. రాఘవరావు, కె. బసవయ్య

అపూర్వాంశతో అజేయులయిన పిల్లలు పిలాత్రి పద్మనిలయం

DEVI

దసరాబుల్లోడు దసరాబుల్లోడు దసరాబుల్లోడు దసరాబుల్లోడు దసరాబుల్లోడు దసరాబుల్లోడు దసరాబుల్లోడు దసరాబుల్లోడు దసరాబుల్లోడు

బ్రహ్మాండమైన వర్ణచిత్రం

దసరా బుల్లోడు

మా ఒక్క హాలులో మొదటి వారం రు. 45,497 లను వసూలుచేసి ఆంధ్రాలో రికార్డు సృష్టించిందని తెలియజేయడానికి ఆనందిస్తున్నాం.

ఈ సందర్భములో చిత్రాన్ని ఆద్యంతీయంగా ఆదరిస్తున్న ఆశేషాంధ్ర ప్రేక్షకమహాశయులకు, నిర్మాతలు, జగపతి ఆర్ట్ పిక్చర్స్ వారికి, డిస్ట్రిబ్యూటర్స్, లక్ష్మీ ఫిలింస్ వారికి మా హృదయపూర్వకాభి వందనములు.

శ్రీ విజయా టాకీస్

విజయవాడ.

మా థియేటర్‌లో జగపతి ఆర్టు పిక్చర్ వారి "దసరా బుల్లోడు" పూర్తి రంగుల చిత్రానికి మొదటి వారంలో రు. 73,539 వసూలు చేసి భాగ్యనగరంలోనే రికార్డు సృష్టించి ప్రథమ శ్రేణి నలంకరించడానికి సహకరించిన ప్రేక్షకమహాశయులందరికీ మాకృతజ్ఞతాభివందనములు.

ఈ చిత్రాన్ని అత్యధిక వ్యయప్రయాసలతో అద్వితీయంగా రూపొందించి, యీ అపూర్వ అవకాశాన్ని మాకు కలుగజేసిన జగపతి ఆర్టు పిక్చర్సు, దర్శక నిర్మాత శ్రీ వి. బి. రాజేంద్ర ప్రసాద్ గారికి, మా సన్నిహితులు శ్రేయోభిలాషులు లక్ష్మీ ఫిలింస్ వారికి యీ ఆనంద సమయములో మా హార్దికాభి వందనములు.

శాంతి థియేటరు (A.C.)

హైదరాబాదు

శాంతి ఎంటర్‌ప్రైజెస్

హైదరాబాదు

దసరాబుల్లోడు దసరాబుల్లోడు దసరాబుల్లోడు దసరాబుల్లోడు దసరాబుల్లోడు దసరాబుల్లోడు దసరాబుల్లోడు దసరాబుల్లోడు దసరాబుల్లోడు

థియేటరు యజమానుల కోరికపై

దసరాబుల్లోడు వాడిన కారు మీ వూరి థియేటరుకు క్రింద తెలియపర్చిన తేదీలలో వస్తుంది. దసరాబుల్లోడు' మీకిచ్చే 'స్వీట్'ని స్వీకరించి ఆశీర్వదించవలసిందిగా కోరుతోంది

తిరుపతి	23-1-71
నెల్లూరు	24-1-71
గుంటూరు	25-1-71
తెనాలి	26-1-71
విజయవాడ	27-1-71, 28-1-71
ఏలూరు	29-1-71
గుడివాడ	30-1-71
మచిలీపట్నం	31-1-71
హైదరాబాద్	2-2-71, 3-2-71
సికింద్రాబాద్	4-2-71
వరంగల్లు	5-2-71

తదితర కేంద్రములలో తేదీకై వేచియుండుడు.

LAKSHMI

జగపతి ఆర్ట్ పిక్చర్స్

దసరాబుల్లోడు

తెలుగు సినిమా చరిత్రలోనే రికార్డు సృష్టించి మొదటి వారము 29 (ఇరవైతొమ్మిది) కేంద్రములలో వసూళ్ళైన గ్రాస్

వివరములు

దసరాబుల్లోడు :-	1041403:00
అదృష్టవంతులు :-	632696:00
అక్కాచెల్లెలు :-	660660:00
ఆస్తిపరులు :-	540305:00
అంతస్తులు :-	437645:00
ఆత్మబలం :-	398381:00

నిర్మాత-దర్శకుడు:

వి.బి.రాజేంద్రప్రసాద్. B.Sc.,

పాటలు-మాటలు: ఆచార్య ఆత్రేయ

సంగీతం: కె.వి.మహాదేవన్

కెమెరా: వి.ఎస్.వెంకటరత్నం. W.I.C.A.

లక్ష్మీ ఫిలింస్